
18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 4 అక్టోబర్ 2024 పేజీలు : 11

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

▶▶ సీఎంను సన్మానించిన పట్నం ▶▶ 9వ తేదీన బాధ్యతలు చేపట్టనున్న పట్నం



తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 03): మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ మరియు చీఫ్ వీఫ్‌గా నియా మకమైన డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు మిగతా 2లో

# వరి ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి

▶▶ వీసీలో సీఎం రేవంత్ రెడ్డి ▶▶ ఖరీఫ్ 2024-25 వరి ధాన్యం సేకరణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

▶▶ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 03):ఖరీఫ్ 2024-25 వరి ధాన్యం సేకరణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయం నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంత కుమారి లతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఖరీఫ్ 2024-25 సీజన్ వరి ధాన్యం సేకరణ, డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థుల ఉపాధ్యాయ నియామక ప్రక్రియపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... వరి ధాన్యం సేకరణలో భాగంగా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు సమకూర్చాలని ఆదేశించారు. వరి ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద త్రాగునీరు, టెంట్లను ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థుల ధృవీకరణ పత్రాల పరిశీలన పూర్తిచేయలని అధికారులను ఆదేశించారు. ఈనెల 9వ తేదీన లాల్ బహదూర్ స్టేడియంలో ఎంపికైన ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... మిగతా 2లో



# జిల్లా పోలీస్ శాఖలో సంచలనం...

▶▶ ఒకే సారి ముగ్గురు సీఐలు,ఇద్దరూ ఎస్ఐలపై వేటు
▶▶ వికారాబాద్ టౌన్ సీఐ నాగరాజు సెస్పెండ్
▶▶ తాండూరు టౌన్,రూరల్ సీఐ సంతోష్ కుమార్,అశోక్‌లు ఐజి ఆఫీస్‌కి అటాచ్ ▶▶ పెద్దేముల్,యాలాల ఎస్ఐలు గిరన్న,శంకర్‌లు ఎస్పీ ఆఫీస్‌కు అటాచ్ ▶▶ మల్టీ జోన్-2 ఐజి వి.సత్యనారాయణ సంచనల నిర్ణయంతో అవాక్కైన అధికారులు ▶▶ మరికొంత మంది అధికారుల్లో గుబులు మొదలు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 03): వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖలో గురువారం రాత్రి సంచనలం జరిగింది.ఒకే సారి జిల్లాలో పనిచేస్తున్న ముగ్గురు సీఐలు, ఇద్దరూ ఎస్ఐల వేటు వేసినట్లు ఉత్తర్వులు జారీ కావడంతో అందరూ ఒక్కసారిగా ఖంగు తిన్నారు. ఒకింతకు తమ శాఖలో ఏం జరుగుతుందో తెలియక కొందరూ అధికారులు ఆందోళనకు గురయ్యారు.మరికొంత అధికారుల్లో గుబులు మొదలైంది.అక్రమ ఇసుక రవాణా కట్టడిలో విఫలమైన ఇద్దరూ సీఐలు,ఇద్దరూ ఎస్ఐలపై వేటు వేయగా,మైనర్ బాలిక రేప్ కేసులో అలసత్వం వహించిన ఒక సీఐపై వేటు వేశారు.వివరాల్లోకి వెళితే....అక్రమ ఇసుక రవాణా కట్టడిలో విఫలమైన తాండూరు టౌన్ సీఐ సంతోష్ కుమార్,తాండూరు రూరల్ సీఐ ఎన్.అశోక్‌లను ఐజి కార్యాలయానికి అటాచ్ చేస్తూ మల్టి జోన్-2 ఐజి వి.సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. మిగతా 2లో

# కేసీఆర్, కేటీఆర్‌లా లాలూచీ పడలేదు..!

▶▶ నగర సుందరీకరణ కోసమే హైడ్రా ▶▶ దొంగే దొంగా అని అరచినట్లు ప్రతి పక్షాల తీరు

▶▶ కాంగ్రెస్ ఆదివాసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ పి. రఘు నాయక్




షాద్‌నగర్, మేజర్ న్యూస్ (అక్టోబరు 03):
బాధ్యత గల నాయకుడిలా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు పోతున్నారే గాని కేసిఆర్, కేటిఆర్‌ల మాదిరిగా లాలూచీ పడలేదని కాంగ్రెస్ ఆదివాసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ పి.రఘు నాయక్ విమర్శలు గుప్పించారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016 సంవత్సరంలో కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేసిన ప్రకటనలు, వాఖ్యలను ఆయన మీడియా ముందు ప్రదర్శించారు. హైదరాబాద్ నగరంలో 28 వేల అక్రమ కట్టడాలు గుర్తించామని, అభివృద్ధి, సంక్షేమం కోసం వాటిని ఖచ్చితంగా కూల్చి వేస్తామని అప్పుడే కేసిఆర్ ప్రకటించారని అన్నారు. మిగతా 2లో

# డ్రైనేజీ ట్రంక్‌లైన్ నిర్మాణానికి రూ.6 కోట్లు నిధుల అందజేత

▶▶ 15,16,17,18,19,20 వార్డుల్లో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం
▶▶ తీరనున్న డ్రైనీజీ సమస్యతో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన11 కాలనీలు, 3 గ్రామాల ప్రజలు
▶▶ 15 రోజుల్లో డీపీఆర్ చేసి నెల రోజుల్లో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలి
▶▶ కాలనీవాసుల ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి





అబ్దుల్లా పూర్ మెట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్-03): పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ పరిధి 15,16, 17, 18,19,20 వార్డు ల్లోని 11 కాలనీలు, 3 గ్రామాల ప్రజల డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మిగతా 2లో

# డిజిటల్ కుటుంబ సర్వే ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శశాంక్




శంషాబాద్, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 03) : శంషాబాద్ మండల పరిధిలోని పెద్దతూప్ర తండాలో పైలెట్ ప్రాజెక్టుగా డిజిటల్ కుటుంబ సర్వేలు రంగ రెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. ఈ సర్వే ఐదు రోజులపాటు జరగనుందని జిల్లా కలెక్టర్ శశాంక్ చెప్పారు. ఈ సర్వేలో స్థానికంగా ఎవరు నివసిస్తున్నారు వారి పూర్తి వివరాలను సేకరించి డిజిటల్ లో పొందుపరచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సర్వేలో ముఖ్యంగా వారి నివాసము, వృత్తి, ఆర్థికపరమైన వివరాలు తదితర అంశాలను ముఖ్యంగా సేకరిస్తున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా త్వరలోనే ఈ సర్వే నిర్వహించనున్నట్లు ఈ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, శంషాబాద్ ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంపివో, గ్రామ సెక్రటరీలు, ఇతర అధికారులు, పెద్ద తుప్పర తండా మాజీ సర్పంచ్ రాము హస్లీ నాయక్, బికియా నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ



మాడ్గుల, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 03): మాడ్గుల మండలంలోని 33 గ్రామపంచాయతిలలో పనిచేస్తున్న మంచినీటి సహాయకులకు నాలుగురోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. మిషన్ భగీరథ పథకం మండల ఏ.ఇ.ఇ లు గాలి శ్రీనివాస్, సాయిధీరజ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి నర్సిరెడ్డి, ఎంపిడిఓ పద్మావతి, ఎంపిఓ వేజన్న లు హాజరుకాగా ఆయా గ్రామపంచాయతిలకు చెందిన మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో సహాయకులు అవలంభించాల్సిన పద్ధతులు, పాటించాల్సిన జాగ్రత్తలను శిక్షణ లో వివరించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ శైలజ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## జామియా మజీద్ ఎన్నికల తేదీని ప్రకటించాలని ఇమామ్‌కు వినతి



(ఆమనగల్లు మేజర్ న్యూస్ అక్టోబర్ 03) ఆమనగల్లు జామియా మజీద్ నూతన కమిటీ ఎన్నిక తేదీని ప్రకటించాలని కోరుతూ గురువారం మజీద్ ఇమామ్ అబ్దుల్ వాహెద్ కు మైనార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జామియా మజీద్ పాత కమిటీ సమయం పూర్తయిందని నూతన కమిటీ ఏర్పాటు కోసం ఎన్నిక తేదీని ప్రకటించాలని ఆయనకిచ్చిన వినతిపత్రం లో వారు కోరారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ ఖలీల్, మహ్మద్ అల్తాఫ్, మహ్మద్ మహబూబ్,సయ్యద్ షరీఫ్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ ఫారుక్, మహ్మద్ రఫిక్,అబ్దుల్ కలిమ్,యంఏ అజీమ్, మహ్మద్ హనీఫ్, అక్బర్, అప్సర్,యంఏ హాఫిజ్, అసద్, అహ్మద్, అక్బర్, ముసా, ముస్తఫా, జహిర్,యండి జహంగీర్, ఫిర్దోజ్,మహ్మద్ నిరంజన్,ఫర్దిన్, షోయేబ్,సోహెల్, రియాజ్,హాజీ బాబా, షఫీ,తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్, కేటీఆర్‌లా లాలూచీ పడలేదు..!

**మొదటిపేజీ తరువాయి...** అంతేకాదు ఇంకో అడుగు ముందుకే సి కూల్చి వేతలను అడ్డుకోవాలని దర్నాలు చేస్తే ఉక్కుపాదం మోపి అణచివేస్తామని అన్నారని గుర్తు చేశారు. మరి అప్పుడలా మాట్లాడిన వారు లమ ప్రభుత్వ హయాంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతకు పాల్పడక పోవడానికి వారి లాలూచీయే కారణమన్నారు. బీఆర్ఎస్ నాయకులే డబ్బుల కోసం ఇష్టారాజ్యంగా పేద ప్రజలకు అనుమతులు ఇప్పించి ఇండ్లు నిర్మించుకునేలా చేశారని అందుకే కూల్చివేతల విషయంలో బీఆర్ఎస్ అధిష్టానం వెనకడుగు వేసిందన్నారు. నగర సుందరీకరణ , భావితరాలకు ముంపు బాధ తలెత్తకుండా ఉండేందుకు హైడ్రా పనిచేస్తుందన్నారు. ఓర్వలేకనే బిఆర్ఎస్, బిజేపి నాయకులు ముసలి కన్నీరు కారుస్తూ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారన్నారు. మూసీనది నీటిని కొబ్బరి నీళ్లలా మారుస్తామని 2017లో ప్రగల్భాలు పలికిన కేసిఆర్, హరీష్, కేటిఆర్‌లు అందు కోసం వెయ్యికోట్లను సేకరించారిని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నష్టపోతున్న పేదలకు డబల్‌బెడ్‌రూంలతో పాటు సకల సౌకర్యాలు కలగజేస్తామని పదే పదే చెబుతున్నా బీఆర్ఎస్ మీడియా, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తుందన్నారు. హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్న తరుణంలో హైడ్రామా చేయడానికి వచ్చిన బీఆర్ఎస్ నేతలను గో బ్యాక్ అంటూ ప్రజలు వెల్లగొట్టినా వారికి సిగ్గు రావడం లేదన్నారు. హైదరాబాద్ చుట్టూ చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను పూర్తిగా బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేశారని , వారి బండారం బయటపడుతుందేమోనని భమబ్రాంతులకు గురవుతున్నారన్నారు. బంగళాలో కూర్చుని పనికిమాలిన రాజకీయాలు చేయడం తగదని, ప్రతి పక్ష పార్టీగా ప్రభుత్వానికి హుందాగా సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. షాద్‌నగర్‌కు సమీపంలోని బొబ్బిలి చెరువును సందర్శించినపుడు పక్కనే ఉన్న బింజుసరియ పరిశ్రమ చెరువులోనికి నీరు రాకుండా అడ్డుగా నిర్మాణాలు చేపట్టిందని, అదికారులు వెంటనే వాటి పై చర్య తీసుకోవాలన్నారు. చెరువు పై బాగాన నాలా పై ఓ వెంచర్ నిర్వాహకులు విద్యుత్ స్తంబాలు పాతితే ఇటీవల కురిసిన వరాషలకు అవి పూర్తిగా కూలిపోయాయన్నారు. మంచి పనులు చేస్తుంటే అడ్డు కోవాలని చూస్తున్న బిఆర్ఎస్ నాయకులు పద్దతి మార్చుకోవాలని లేదంటే ప్రజలు గ్రామాల నుండి తరమి కొడతారన్నారు.

రాష్ట్రాల పాలనలో ఏఐసిసి జోక్యం చేసుకోదు..

కాంగ్రె స్ పార్టీ జాతీయ పార్టీ అనే విషయాన్ని ప్రతి పక్ష పార్టీ గుర్తు పెట్టుకోవాలని, రాష్ట్రాల పాలనలో ఏఐసిసి జోక్యం చేసుకోదని పిసిసి సభ్యులు మహ్మద్ అలీఖాన్ బాబర్ అన్నారు. రాహుల్ గాంధీ సూచనల మేరకు హైడ్రా కూల్చి వేతలు కొనసాగుతున్నాయని నోటికొచ్చినట్లు మాట్లాడటం తప్పని హితవు పలికారు. బీఆర్ఎస్, బిజేపి నాయకులు వరదలు వచ్చినపుడు ప్రజలు ఏది నష్టపోయినా తిరిగి ఇస్తామని చెప్పి వాటిని మరచిన సంఘటనలను గుర్తు చేశారు. కేటిఆర్, హరీష్‌రావులు ఓడిపోయిన డిప్రెషన్‌లో ఉన్నారని , ఆ బాధలో వారు ఏం మాటాల్డేది వారికే అర్దం కావడం లేదన్నారు. అధికారంలోనికి రాకముందే అసెంబ్లీలో అక్రమ కట్టడాలు కూల్చివేయాలని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి దానికి అనుగుణంగానే ముందుకు పోతున్నారన్నారు. మూసీనది ప్రక్షాళన విషయంలో డీపిఆర్ కూడా రాకముందే అవినీతి జరిగింద ంటూ వ్యాఖ్యలు చేయడం వారికే చెందిందన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గంద్రాతి బాల్‌రాజ్ గౌడ్, మైనారిటీ నేత మహ్మద్ ఇబ్రాహిం, కౌన్సిలర్ సర్వర్ పాష, సీనియర్ నేత చంద్ర శేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఖదీర్, మానపాటి ప్రదీప్, లింగారెడ్డిగూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి

**మొదటిపేజీ తరువాయి...** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వరి ధాన్యం సేకరణ కేంద్రాలను పరిశీలించి, ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. వరి సేకరణ కేంద్రాల్లో వ్యవసాయ శాఖ అధికారులు, పౌరసరఫరాల అధికారులు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి వరి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. దొడ్డు బియ్యం, సన్న బియ్యం వేరువేరుగా సేకరించే విధంగా ప్రణాళిక బద్దంగా కార్యాచరణ రూపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం సేకరణ కేంద్రాల్లో తాడిపత్రిలో, తేమ మిషన్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని, అదేవిధంగా గోనె సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని ఆయన తెలిపారు.డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ అక్టోబర్ 5లోపు పూర్తి చేయాలని ఆయన డీఈఓ రేణుకాదేవిని ఆదేశించారు. ధ్రువీకరణ పత్రాల పరిశీలనను క్షుణ్ణంగా పరిశీలించి ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియ సజావుగా జరగాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డి సి ఎస్ ఓ మోహన్ బాబు, డిఎంసిఎస్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, వివిధ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ ట్రంక్‌లైన్ నిర్మాణానికి రూ.6 కోట్లు నిధుల అందజేత

**మొదటిపేజీ తరువాయి...** గురువారం ఆయా వార్డుల్లోని 11 కాలనీలు, 3 గ్రామాల ప్రజలతో ఎమ్మెల్యే వివిద విభాగాల అధికారులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జీవిఆర్ కాలనీ, మారుతినగర్ కాలనీ, హనుమాన్ నగర్, లక్ష్మీనగర్ కాలనీ, వీఎస్‌హోం, తిరుమల హిల్స్ కాలనీ, సత్యనారాయణపురం, వైఎస్ఆర్‌కాలనీ, శ్రీరాంనగర్‌కాలనీతో పాటు ఎస్సీ కాలనీ, తట్టిఅన్నారం ఓల్డ్ విలేజ్‌లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని కాలనీవాసులు ఎమ్మెల్యేకు వివరించారు. ఇండ్ల చుట్టు చేరిన డ్రైనేజీతో నిత్యం దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 6 వార్డుల్లోని రోడ్ల నిర్మాణానికి రూ.3 కోట్లు పెట్టే బదులు డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణానికి పెట్టాల్సిందని ఎమ్మెల్యే ఆర్అండ్‌బీ అధికారుల పై మండిపడ్డారు. రోడ్ల నిర్మాణానికి పెట్టిన టెండర్లను వెంటనే రద్దు చేసి ఆ నిధులను డ్రైనేజీ ట్రంక్‌లైన్ నిర్మాణానికి కెటాయించాలని కమీషనర్‌కు ఆదేశించారు. 15 రోజుల్లో డీపీఆర్ పూర్తి చేసి 1 నెల రోజుల్లో టెండర్లు పిలచి పనులు ప్రారంభించాలని అధికారులకు తెలిపారు. ఈ నిధులకు మరో రూ.3 కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందేలా చూస్తామన్నారు. మొత్తం రూ.6 కోట్లతో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఆయన కాలనీవాసులకు హామి ఇచ్చారు. దీంతో పాటు చెరువు దిగువ భాగంలో ఉన్న కాలనీలు జాలు నీటితో ముంపుకు గురి అవుతున్నాయని ఎమ్మెల్యేకు తెలపగా ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపాలని తెలిపారు. అదేవిధంగా రోజు విడిచి రోజు త్రాగునీరు సరఫరా కావడంతో తమకు సరిపడ నీరు రావటం లేదని కాలనీవాసులు ఎమ్మెల్యేకు తెలపగా తట్టిఅన్నారం పరిధిలో నిర్మించిన 10 లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్‌ను సాధ్యమైనతం త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చి కాలనీవాసులకు నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని వాటర్ వర్క్స్ అధికారులకు సూచించారు. అలాగే ఆయా కాలనీల్లో ఉన్న స్థంబాలకు స్ట్రీట్‌లైట్లు వెంటనే వేయాలని ఎమ్మెల్యే ఎలక్ట్రీసిటీ అధికారులకు తెలిపారు. కాలనీల్లో పోలీసులు తరుచూ పెట్రోలింగ్ చేయడం లేదని చెప్పడంతో వెంటనే పోలీసులతో మాట్లాడి రెగ్యులర్‌గా కాలనీల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల్లో గ్రూపు రాజకీయాలు మానుకొని కాలనీ అభివృద్ధికి అందరు సమిష్టిగా సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. కాలనీల్లో సమస్య తలెత్తిన్నప్పుడు దాన్ని మరింత జటిలం చేయకుండా పరిష్కారానికి మార్గాలు వెతికినప్పుడే కాలనీలు ప్రగతి సాధిస్తాయన్నారు. దశల వారిగా అన్ని కాలనీల్లో మౌళిక వసతులు కల్పిస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ పండుగల జయశ్రీరాజు, వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణవిజయశేఖర్ రెడ్డి, కమీషనర్ ఎస్.రవీందర్ రెడ్డి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ శాఖలో సంచలనం


**మొదటిపేజీ తరువాయి...** అదే విధంగా పెద్దేముల్ ఎస్ఐ గిరన్న,యాలాల ఎస్ఐ శంకర్‌లకు ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కోన్నారు.అదే విధంగా జోగిపేట సీఐగా పనిచేస్తున్న సమయంలో మైనర్ బాలిక రేప్ కేసులో అలసత్వం వహిస్తూ అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణాలు వచ్చిన ప్రస్తుత వికారాబాద్ టౌన్ సీఐ నాగారాజును సస్పెండ్ చేస్తూ ఐజి సత్యనారాయణ ఉత్తర్వుల్లో పేర్కోన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** హైదరాబాద్ నగరంలోని సీఎం నివాసానికి వెల్లి బొకే అందించి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ని సన్మానించారు తమకు చీఫ్ వీఫ్ గా అవకాశం కల్పించి నందున పట్నం ధన్యవాదములు తెలిపారు. కొన్ని నెలల క్రితమే పట్నం మహేందర్ రెడ్డి చీఫ్ వీఫ్ గా నియామకం కావడం జరిగింది బాధ్యతలు ఈ నెల 9వ తేదీన చేపట్టానున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన వారిలో పట్నం తో పాటు జిల్లా ఎమ్మెల్యే లు మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, యాదయ్య, హైదరాబాద్, రంగ రెడ్డి జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, రోహిన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు పట్నం మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు చెప్పారు.

## రైతు ధర్నాను విజయవంతం చేద్దాం

★బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సామ మహేందర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 03): కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టే రైతు ధర్నాను విజయవంతం చేద్దాం అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామ మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఓ ప్రకటనలో తెలుపుతూ... శనివారం ఉదయం 10 గంటలకు కందుకూరు మండల కేంద్రంలో చేపట్టే ధర్నాకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యురాలు సబితారెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. మండలంలోని రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# అన్నోజిగూడ శ్రీ గాయత్రి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

● బాలాత్రిపురసుందరి దేవి అలంకారంలో అమ్మవారు
● ప్రత్యేక పూజలు చేసిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



గోమాత పూజలో పాల్గొన్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(అక్టోబర్ 03) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ శ్రీ గాయత్రీ పీఠంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గురువారం అమ్మవారిని బాలాత్రిపురసుందరి దేవి అలంకారంలో అమ్మవారు దర్శమిచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పాల్గొని గోమాత పూజలు, ధ్వజారోహణ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాలలో దర్శణమిచ్చే అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. అమ్మవారి కృప కటాక్షాలు దేశ ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నామని తెలిపారు. అనంతరం అన్నదాతలు బాణోతు కృష్ణ, వెంకటేష్ అన్నదానం చేశారు. ఈ



కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, నాయకులు మందడి సురేందర్ రెడ్డి, ఆకిటి బాల్‌రెడ్డి, కొంతం శంకర్ రెడ్డి, కొంతం అంజిరెడ్డి, జితేందర్ నాయక్, కె.ఎం.రెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, అర్జున్ యాదవ్, గుగులోత్ గోవింద్ నాయక్, అల్వాల వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, రాధారం శ్రీశైలం, నల్లవెల్లి మురళి ముదిరాజ్, లక్ష్మణ్ యాదవ్, శ్రీధర్ గౌడ్, వేలేటి కార్తీక్, వేలేటి కౌశిక్, వేలేటి వేణుగోపాల రావు, వట్టెం రామ్మూర్తి, వట్టెం అంజనేయ వర ప్రసాద్, గౌరిభట్ల ప్రమోద్ శర్మ, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న భక్తులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 03)ః కుల్కచర్ల మండలం వ్యాప్తంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్లలో కొలువైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర ఆలయ క్షేత్రంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు స్వర్ణ కవచాలాంక్రుత దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరుగుతు ందని ఆలయ కార్యనిర్వాహక అధికారి జి. సుధాకర్ తెలిపారు. అమ్మవారికి ప్రతి రోజూ అభిషేకము, కుంకుమర్చన, తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందనీ అర్చకులు పాండు శర్మ తెలిపారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో దుర్గాదేవి ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలి

● ఎంపీఓ భాస్కర్ గౌడ్





కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 03)ఃపరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీఓ భాస్కర్ గౌడ్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండలం పరిధిలోని పుట్టాపహాడ్ గ్రామంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వెయ్యకుండా గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు అప్పగించాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, మాజీవైస్ ఎంపీపీ రాజశేఖర్ గౌడ్, స్థానిక నాయకులు చిల్లా వెంకట్రాములు, శ్రీనివాస్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, శేఖర్ గౌడ్, రఘు రాములు, కారోబార్ రాములు, డాక్టర్ ఆంజనేయులు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

● మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 03)ఃపార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. కుల్కచర్ల మండలం పరిధిలోని పుట్టాపహాడ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య తండ్రి అంజలయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారని విషయం తెలుసుకొని గురువారం వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అధైర్యపడవద్దు అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు కె.రాజు, మాజీ వైస్ ఎంపీపీ రాజశేఖర్ గౌడ్, బిందెంగడ్డ తండా మాజీ సర్పంచ్ తుల్జా నాయక్, స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అంజిలయ్య, శ్రీశైలం, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# బొంపల్లిలో దళితులకు అవమానం




దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 03)ః బొంపల్లి గ్రామంలోని నిన్న జరిగిన గాంధీ జయంతి సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులైన దళితులను అవమానపరిచిన కొందరు కొందరికి శాలువాలతో దళితులకు తువాలులతో సన్మానించారు. దీని ఆగ్రహించిన దళితులు గురువారం పెద్ద ఎత్తున గ్రామపంచాయతీలో భవనంలోని ధర్నా చేయడంతో దళితులకు క్షమాపణ కోరుతూ ఇలాంటి ఘటనలు మల్ల పునరాతనం కాకుండా చూస్తామని చెప్పడంతో శాంతించిన దళిత సంఘాలుమళ్లీ దళితులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ కార్పొరేషన్‌కు ప్రత్యేక నిధులు ఇవ్వండి

● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బోడుప్పల్ మేయర్ వినతి



మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 03)ః బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరుతూ మేయర్ తోటకూర అజయ్ కుమార్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కోరారు. ఈ మేరకు గురువారం నాడు ముఖ్యమంత్రి నివాసంలో శాసన మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి, టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డిలతో కలిసి బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం కావాల్సిన నిధుల కోసం విజ్ఞప్తి చేశారు. బోడుప్పల్ కార్పొరేషన్ లో ప్రధాన సమస్యలైన ఎస్ఎన్డిపీ ప్రాజెక్టును పూర్తి చేసి ముంపు ప్రాంతాల సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.అదే విధంగా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని దళితులకు చెందిన అసైండు భూములకు పరిష్కారం చూపి వారికి న్యాయం చేసేలా చోరవ చూపాలని కోరినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా గత కొన్ని సంవత్సరాలుగా బోడుప్పల్ లో పది వేల కుటుంబాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన వక్ఫ్ భూమి సమస్యకు పరిష్కారం చూపి అక్కడి ప్రజలకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరినట్లు మేయర్ తెలిపారు.



# రూఫ్ టాప్ సోలార్‌తో విద్యుత్ వినియోగదారులకు మేలు

ట్రాన్స్‌కో సీఎండీ ముషరఫ్ ఫారూకి



కొండారెడ్డిపల్లిలో రూఫ్ టాప్ సోలార్ సర్వే వివరాలు తెలుసుకుంటున్న ట్రాన్స్‌కో సీఎండీ ముషరఫ్ ఫారుకి

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 3): రూఫ్ టాప్ సోలార్‌తో విద్యుత్ వినియోగ దారులకు మేలు జరుగుతుందని ట్రాన్స్‌కో సీఎండీ ముషరఫ్ ఫారూకి అన్నారు. గురువారం కొడంగల్ విద్యుత్ శాఖ కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, విద్యుత్ శాఖ సీఈ ఆనంద్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి తదితరులతో కలిసి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మున్సిపల్ పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించి రూఫ్ టాప్ సోలార్ సర్వే వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. సోలార్ విధానంతో గ్రామంలోని 153 ఇళ్లకు విద్యుత్ సరఫరా అవుతుందని అధికారులు తెలిపారు. అంతకు ముందు కొడంగల్ విద్యుత్ శాఖ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో ఆయన అధికారులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహజ్యోతిలో అర్హులైన లబ్ధిదారులకు వర్తించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పథకం వర్తించని గ్రామీణ ప్రాంత లబ్ధిదారులు ఎంపీడీవో కార్యాలయంలో, మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారులు మున్సిపల్‌లో అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో ఎస్ఈ సంజీవరెడ్డి, టీజీ రెడ్‌కో చైర్మన్ అనిలా, తాండూర్ డీఈ భానుప్రసాద్, కొడంగల్ ఏడీఈ నవీన్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం
4 అక్టోబర్ 2024

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

★నేషనల్ హ్యాండ్ బాల్ ఛాంపియన్‌షిప్ 2024 ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కెవిఆర్, అందెల






జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03):విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నాదర్గుల్ గ్రామం, ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మల్కా యశస్వి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి 38వ సబ్ జూనియర్ బాయ్స్ నేషనల్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ 2024 ప్రారంభోత్సవ వేడుకల్లో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని, దేశ సేవలో మన వంతు పాత్ర ఉండాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, గూడెపు ఇంద్రసేన, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, రామోజీ అమితా శ్రీశైలం చారి, తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, అరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తజనుల పూజల మధ్య కొలువుదీరిన దుర్గాభవానీ

▶▶ దేవీశరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆర్కపల్లిలో బాలత్రిపురాసుందరీ దేవిగా దర్శనమిచ్చిన దుర్గాభవాని ▶▶ అమ్మవారి ఉత్సవాల్లో దీక్షలు చేపట్టిన భక్తులు, నేతలు



మాడ్గుల, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 03): మాడ్గుల మండలం ఆర్కపల్లిలో గురువారం దుర్గాభవానీ మాత భక్తులు, నాయకుల పూజల మధ్య కొలువుదీరారు. దసరా దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన ఉత్సవ మండపంలో ప్రతిష్టించిన అమ్మవారు తొలిరోజు బాలత్రిపుర సుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ పార్టీల నేతలు, గ్రామస్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిదిరోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు దుర్గామాతా విగ్రహ దాతలు మురుపోజు బ్రదర్స్ ఐశ్వరాచారి, అరవింద్ చారి, శ్రీను చారి, వెంకటేష్ చారి, దంపతులు అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దుర్గభవానీ దీక్షాపరులు యాచారపు కాటంరాజు గౌడ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన యాచారపు సందీప్ గౌడ్, ఆదిమళ్ల గిరి, యాచారపు బిక్కు గౌడ్, యాచారపు శేఖర్ గౌడ్, మొకురాల మాయాచారి, దండు కార్తీక్ గౌడ్ తో పాటు కొందరు బాల భక్తులు దీక్ష లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్ గౌడ్, ఆర్కపల్లి తాజా మాజీ ఎంపిటిసి కల్లు రాజశేఖర్ రెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ యాచారం బిక్కుగౌడ్, అమ్మవారి భక్తులు, గ్రామ నాయకులు మురుపోజు యాదయ్య, లక్మణాచారి, అంతిరెడ్డి, కల్లు తిరుపతిరెడ్డి, మహేశ్వరం రాఘవేంద్ర చారి, యాచారపు రాములు గౌడ్, కొల్కులపల్లి బిక్కు, సురకారపు జంగయ్య, కొల్కులపల్లి జంగయ్య, యాచారపు శంకర్, ఏర్పుల రామక్రిష్ణ, మునుకుంట్ల సోదరులు, కడారి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బీజాపూర్ హైవే పై వెంకన్న కుంట నాలాను కబ్జా చేసి షెడ్డు నిర్మాణం


## – పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న బీజేఎంసీ అధికారులు




గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 03) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నా పట్టించుకోవడం లేదు. కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యంతో నాలాలను సైతం గాలికి వదిలేస్తున్నారు. దీంతో నాలాలలో మట్టిని పోసి నాలాను కబ్జా చేసి షెడ్లను నిర్మిస్తున్నారు. వివరాల ప్రకారం.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీజాపూర్ హైవే పై వెంకన్న కుంట నాలాను కబ్జా చేసి షెడ్డును నిర్మిస్తున్నారు. అయినా అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నట్లు స్థానికులు మండిపడుతున్నారు. ఓ పక్క రాష్ట్ర ప్రభుత్వం చెరువులను నాలాలను కాపాడాలని కోరుతుంటే మరో పక్క బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మాత్రం చెరువులను, నాలాలను అన్యాక్రాంతం చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. వెంకన్న కుంటకు వెళ్లే తూమును ఆక్రమించి నిర్మిస్తున్న నిర్మాణాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయాన్ని కార్పోరేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా అటుగా వెళ్లకుండా ఆ నిర్మాణ పనులను ఆపకపోవడంతో అధికారులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో అధికారులు రెండు సార్లు కూల్చివేతలు చేపట్టినప్పటికీ మరల అదే చోట నిబంధనలకు విరుద్ధంగా షెడ్డును నిర్మాణం చేపట్టారు. నిర్మాణం చేపట్టడంతో ఈ రోడ్డుపై వర్షం నీరు కుంటలోకి పోవడానికి దారులను మూసివేశారని అన్నారు. ఈ ప్రాంతంలో వర్షం నీరు భారీగా రోడ్లపై చేరుతుందని, రోడ్లన్నీ జలమయం అయ్యి వాహనదారులు వెళ్లడానికి వీలు లేకుండా ఉంటుందని అన్నారు. వెంటనే వెంకన్న కుంట కాల్వపై నిర్మించిన నిర్మాణాన్ని తొలగించి చెరువులను పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

# సూర్య కథనానికి స్పందన

## రేషన్ షాపును తనిఖీ చేసిన జిల్లా అధికారి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03) ఆమనగల్లు పట్టణంలోని నాలుగో రేషన్ షాపులో డీలర్ ప్రజా పంపిణీ బియ్యాన్ని నేరుగా లబ్ధిదారుల నుండి కొనుగోలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నట్లు గురువారం సూర్య దినపత్రికలో కథనం ప్రచురితమైంది. అందుకు స్పందించిన జిల్లా డీఎస్ఓ కార్యాలయ అధికారి ఆర్ ఐ భాను గురువారం రేషన్ దుకాణాన్ని సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దుకాణంలోని రేషన్ బియ్యం నిల్వలను, లబ్ధిదారులకు అందించిన బియ్యం వివరాలను సేకరించారు. ఈ విషయమై తహసిల్దార్ సిహెచ్. లలిత ను వివరణ కోరగా జిల్లా సివిల్ సప్లై అధికారులు అందించిన నివేదికపై చర్యలు తీసుకుంటానని చెప్పారు. తనఖి లో స్థానిక ఆర్ఐ అబ్దుల్ అయూబ్ పాల్గొన్నారు.

# హైద్రాబాద్ జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్‌గా పొట్టి ఆనంద్

★అభినందించి ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే సబితారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 03): హైద్రాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డైరెక్టర్‌గా కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ పొట్టి ఆనంద్ నియమితుయ్యారు. షెడ్యూల్ కులాల కోటా కింద కో ఆప్షన్ సభ్యులుగా నియమించినట్లు ఆనంద్ తెలిపారు. మాజి మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆశీస్సులతో, డీసీసీబి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య చేతుల మీదుగా నియామకమత్రం అందుకున్నట్లు తెలిపారు. గురువారం ఎమ్మెల్యే సబితారెడ్డిని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్‌లతో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నర్సింహ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, దేశం కృష్ణారెడ్డి,దర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సురేష్, బుషపోగు నవీన్, దయ్యాల శ్రీనివాస్,మెరుగు రాజు, దయానంద్, ప్రశాంత్, రాకేష్,ఎం.కృష్ణ పాల్గొన్నారు.

# బీటీ నిర్మాణ పనులను పరిశీలించిన మేయర్ పారిజాత



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 03):19వ డివిజన్ సాయి నగర్ కాలనీలో బీటి నిర్మాణ పనులను ప్రారంభించిన మేయర్ పారిజాత.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 19వ డివిజన్ సాయి నగర్ కాలనీలో బీటీ నిర్మాణ పనులను బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తో పాటు మేయర్ పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు.అనంతరం 23వ డివిజన్ కాశీబుగ్గ దేవాలయంలో అయ్యప్ప స్వాముల సన్నిధానం నిర్మాణం పనులను డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, సూర్ణ గంటి అర్జున్, రాళ్ల గూడెం సంతోష శ్రీనివాసరెడ్డి, రామోజీ అమితా శ్రీశైలం చారి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాసరెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, భీమిడి జంగారెడ్డి, బంగారు ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.


# సరి హద్దు రాష్ట్రాల నుంచి ధాన్యం తెలంగాణలోకి రానీయకండి

- జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు
- సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రులు, కలెక్టర్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03)ః సరిహద్దు రాష్ట్రాల నుంచి ధాన్యం రాష్ట్రంలోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రోడ్లురవాణ, బిసి సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ గౌతం హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ధాన్యం కొనుగొలు, డిఎస్సీ నియామకాలు అయిన రెండు అంశాల పై మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 7 వేల ఐకేపీ సెంటర్లు ఉన్నాయని, అవసరమైన చోట కొత్త ఐకేపీ సెంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు సూచించారు.రైతుల నుండి సన్నవడ్ల కొనుగోలుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపురు. ఐకేపీ సెంటర్ల కి సీరియల్ నెంబర్లు ఇవ్వాలి,సన్నవడ్లపై ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని సిఎం సూచించారు. గతంలో లాగా గోనె సంచుల కొరతరాకుండా, ముందుగానే గోనె సంచులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల న్నారు. ధాన్యం కొనుగోలులో వ్యవసాయ అధికారులను ఇన్వాల్వ్ చేస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. కొనుగోలు చేసిన ధ్యానం వెంటనే తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని, ఐకేపీ సెంటర్లలో ధాన్యం తడవకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు కలెక్టర్లు రెండు గంటలు ధాన్యం కొనుగోలు పైన సమీక్ష జరిపి, ఏవైనా సమస్యలుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోళ్ల పైన కాల్ సెంటర్ ఏర్పాటు చేసి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి ధాన్యం రాష్ట్రంలోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటన లు చేయాల్సిందేనని సిఎం స్పష్టం చేసారు. తాలు, తరుగు, తేమ పేరుతో రైతులను మోసం చేసేవారిని సహించవద్దని, అవసరమైతే వారి పై క్రిమినల్ కేసు లు పెట్టాలని అన్నారు. రాష్ట్రంలో వంద శాతం రైతులు సన్నబియ్యం పండించేలా చొరవ చూపించాలని, వాతావరణ శాఖ నుంచి వచ్చే సూచనల ప్రకారం ఐకేపీ సెంటర్లలో ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపారు. డీఎస్సీ కి ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ 5 వ తేదీ లోగా పూర్తి చేసి, దసరా పండగ ముందే డిఎస్సీ నియామకాలు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. అక్టోబర్ 9న, నియామక పత్రాలను అభ్యర్థులకు అందజేయాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా నుండి డిసిపి సురేష్, అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, డిఈఒ విజయ కుమారి, వ్యవసాయ, పౌర సరఫరా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రులు, జిలా కలెక్టర్, అధికారులు.

# పిఎస్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన వ్యక్తితో దురుసుగా ప్రవర్తించిన ఎఎస్ఐ!

- మనస్థాపంతో కరన్‌కోట్ పోలీసు స్టేషన్ సమీపంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి
- తమ సిబ్బంది ఎవరూ అతనితో దురుసుగా ప్రవర్తించలేదు ః ఎస్ఐ విఠల్ రెడ్డి




తాండూరు రూరల్,మేజర్ న్యూస్(అక్టోబర్ 03)ఃపోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన ఫిర్యాదుదారునితో ఎఎస్ఐ దురుసుగా ప్రవర్తించడంతో మనస్థాపం చెందిన వ్యక్తి పోలీస్ స్టేషన్ సమీపంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు.వివరాలిలా ఉన్నాయి.... మండల పరిధిలోని సిరిగిరిపేట్ గ్రామానికి చెందిన యాదప్ప అనే వ్యక్తి గతనెల రోజులుగా ఇంటి నిర్మాణం చేస్తున్నాడు. అయితే తాండూరు పట్టణం సాయిపూర్ ప్రాంతానికి చెందిన అనిల్ అనే మేస్త్రీ యాదప్ప వద్ద ఇంటి నిర్మాణం పనిచేసేందుకు కుదిరాడు. 75 శాతం వరకు ఇంటి నిర్మాణం పూర్తయింది. అయితే మరికొంత నిర్మాణం పనులు చేయాల్సి ఉండగా, యాదప్ప సకాలంలో డబు లు చెల్లించలేదు. దీంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఇదే విషయమై గురువారం పోలీసులకు ఫిర్యాదు చే యడానికి కరన్‌కోట్ పోలీస్టేషన్‌కు వెళ్లాడు.పిఎస్‌లో ఎఎస్ఐ ఫిర్యాదు చేయడానికి వెళ్లిన వ్యక్తి పిఎస్ సమీపంలో తన వెంటతెచ్చుకున్న పురుగుల మందు తాగి అపస్మారకస్థితిలో పడిపోయారు. ఈ విషయాన్ని గమనించిన పోలీసులు చికిత్స నిమిత్తం అనిల్‌కు వికారాబాద్‌లోని ఓ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై కర ణ్‌కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డిని వివరణ కోరగా...మేస్త్రీ పనిచేసే అనిల్ ఇంటి యజమానితో డబ్బుల కోసం గొడవపడి, అక్కడే పురుగుమందు తాగి వచ్చాడని తెలిపారు. ఇది గమనించి ఆసుపత్రికి తరలించడం జరిగిందని, ప్రస్తుతం అనిల్ ఆరోగ్యం నిలకడగా ఉందని ఎస్ఐ తెలిపారు.తమ సిబ్బందికి ఎవరూ అతనితో దురుసుగా ప్రవర్తించలేదని పేర్కొన్నారు.

# అనంతగిరి పద్మనాభ స్వామి ఆలయ ప్రాంగణంలో జమ్మి చెట్టు నాటిన రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్

- గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా

ఊరు ఊరికో జమ్మి చెట్టు.. గుడి గుడికో జమ్మి చెట్టు

వికారాబాద్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 03)ఃగ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త, మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ పిలుపు మేరకు జమ్మి చెట్టు నాటడం సంతోషంగా ఉందని మాజీ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. గుడి గుడికో ఓ జమ్మి చెట్టు కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ అనంతగిరి పద్మనాభ స్వామి, మూసీ జన్మస్థలం బుగ్గరామలింగేశ్వర స్వామి, మరియు పూడూరు మండలంలోని దామగుండం ఆలయ ప్రాంగణంలో వేద పండితులతో కలిసి ఆయన జమ్మి చెట్టు నాటారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ఎంపీ సంతోష్ కుమార్ ఊరు ఉరికో జమ్మిచెట్టు, గుడి గుడికో జమ్మిచెట్టు అనే అద్భుతమైన కార్యక్రమం చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వార ప్రతి గుడిలో, ప్రతి ఊరిలో జమ్మి చెట్టు నాటడం జరుగుతుందని తెలిపారు. దసరా పండుగ సందర్భంగా జమ్మి చెట్టుకు పూజలు చేయడం మన తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయమని ప్రతి ఒక్కరూగుడిలో, ప్రతి ఊరిలో జమ్మి మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణతో పాటు, హిందూ సంస్కృతి సంప్రదాయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న



జమ్మి చెట్టు నాటుతున్న శుభప్రద్‌పటేల్.


జమ్మి చెట్టును ప్రతి గుడి ఆవరణలో నాటాలని కోరారు. ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆ స్వామి వారి ఆశీస్సులతో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని శుభప్రద్ పటేల్ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో చైతన్య, కేదార్ నాద్, దామగుండం జేఏసీ నాయకులూ సత్యానందా స్వామి వెంకటయ్య, సత్యం, నాగిరెడ్డి, సునంద దేవాలయాల అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధికి కృషి

- కర్ణాటక మహారాష్ట్ర నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగ నియొద్దు
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి
- నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం



తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(అక్టోబర్03)ఃరేణుక ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి తెలిపారు.తాండూరు మండల పరిధిలోని కొత్లపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....కొత్లాపూర్ రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధి కృషి చేస్తానని పేర్కొన్నారు.కొత్లపూర్ రోడ్డు నుండి అమ్మవారి గుడి వరకు సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని పేర్కొన్నారు.త్వరలో పనులు ప్రారంభం అవుతాయని అన్నారు.నూతన పాలకవర్గం చైర్మన్,సభ్యులకు ఆలయం పై ప్రత్యేక దృష్టి పెట్టి ఆలయమును అభివృద్ధి చేయాలని సూచించారు.దేవాదాయ శాఖ అధికారులు, పూజారులు ఆలయంలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఆలయ అభివృద్ధికి కర్ణాటక మాజీ మంత్రి అరవింద్ లింబావలి స్వచ్ఛందంగా ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని, ఆలయ అభివృద్ధి విషయంలో ప్రజలు, నాయకులు మాజీ మంత్రి అరవింద్ లింబావలి సహకరించాలని కోరారు.జాతర సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో వస్తారు కాబట్టి ఎంతో ప్రసిద్ధి చెందిన ఈ ఆలయాన్ని వ్యక్తిగతంగా మరియు ప్రభుత్వపరంగా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, తాండూర్ మండల పార్టీ అధ్యక్షులు జన్నె నాగప్ప, కాంగ్రెస్ నాయకులు కోతి గోపాల్, మాజీ సర్పంచ్ సాయిలు, ఉత్తమ్ చంద్,ధారా సింగ్, గ్రామ పెద్దలు, దేవదాయ శాఖ అధికారులు,డైరెక్టర్లులు రాజు, లలయ్య గౌడ్, లాలయ్య నాయక్, శామప్ప, లక్ష్మి ఈశ్వరమ్మ, ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.




# గ్రామస్తులు సహకరిస్తే మరింత అభివృద్ధి చేస్తా..

- కర్ణాటక మాజీ మంత్రి అరవింద్ లింబావళి
- కోత్లాపూర్ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కేరళ పూజారులతో ప్రత్యేక పూజలు



మాట్లాడుతున్న మాజీ మంత్రి అరవింద్ లింబావళి.

తాండూరు రూరల్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 03): తమ ఇంటి దేవత శ్రీ కోత్లాపూర్ రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి గ్రామస్తులు సహకరిస్తే మరింత అభివృద్ధి చేస్తానని కర్ణాటక మాజీ విద్యాశాఖ మంత్రి అరవింద్ లింబావళి అన్నారు.గురువారం మండల పరిధిలోని కోత్లాపూర్ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కేరళ పూజారులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అరవింద్ లింబావళి మాట్లాడుతూ. ...గత కొన్ని సంవత్సరాల క్రితం కోత్లాపూర్ రేణుక ఎల్లమ్మ ఆలయంను నిర్మించానని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా కూడా బాధ్యలు చేపట్టానని గుర్తు చేశారు. ఆలయంను మరింత అభివృద్ధి చేయాలంటే గ్రామస్తుల సహకారం కావాలని కోరారు. గ్రామస్తులు సహకరిస్తే మరిన్ని కట్టడాలు చేపడతానని పేర్కొన్నారు. అనంతరం కేరళ రాష్ట్రం నుంచి వచ్చిన ప్రత్యేక పూజారుల బృందం ఆలయంలో పూజలు నిర్వహించారు.ఆలయంను శుద్ధి చేయడంతో పాటు ఆలయ ప్రాంగణంలో నూతన కట్టడాలకు గ్రామస్తులు సహకరించాలని పూజారులు పేర్కొన్నారని మాజీ మంత్రి తెలిపారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆయన వెంట ఆలయ ఈవో శేఖర్ గౌడ్, నూతన చైర్మన్ నవీన్ చంద్రరెడ్డి, మాజీ చైర్మన్ సందీప్రెడ్డి. పీఏసీఎస్ డైరక్టర్ వెంకట్రాంరెడ్డి. గ్రామస్తులు ప్రదీప్రెడ్డి.చి జెదీప్రెడ్డి, సాయిలు, గోపాల్ ఉన్నారు.



ప్రసాదం పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి అరవింద్ లింబావళి.

# పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ చైర్ పర్సన్‌గా పండుగల జయశ్రీరాజు ఏకగ్రీవ ఎన్నిక-బాధ్యతల స్వీకరణ

▶▶ సమావేశానికి 21 మంది కౌన్సిలర్ల హాజరు-ముగ్గురు కౌన్సిలర్ల గైర్హాజరు ▶▶ ప్రతిపాధించిన సీపీఐ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్-బలపరిచిన పాశం అర్చనదామోదర్ ▶▶ చేవేళ్ల ఆర్డీఓ పి.సాయిరాం ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వాహణ



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్-03) : పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పై సొంత పార్టీ కౌన్సిలర్లే చెవుల స్వప్నచిరంజీవి పై అవిశ్వాసం ప్రకటిచడంతో గత నెల సెప్టెంబర్ 13న ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్‌రెడ్డి సమక్షంలో అవిశ్వాస సమావేశం నిర్వహించగా అప్పటి చైర్ పర్సన్ చెవుల స్వప్నచిరంజీవి పై ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గింది. దీంతో చెవుల స్వప్న తన పదవిని కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ తట్టిఅన్నారం వార్డు కార్యాలయంలో నూతన చైర్ పర్సన్ ఎన్నికను నిర్వహించారు. ఎన్నికల అధికారిగా చేవేళ్ల ఆర్డీఓ పి.సాయిరాం నేతృత్వంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మొత్తం 24 మంది కౌన్సిలర్లకు గాను 21 మంది కౌన్సిలర్లు హాజరైయ్యారు. హాజరైన వారిలో వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణ విజయశేఖర్‌రెడ్డి, గ్యారల శ్రీనివాస్ గౌడ్, మోతే మణెమ్మ, వద్దేపల్లి విద్యావతివిజయేందర్ రెడ్డి, పసుల రాజేందర్ రెడ్డి, దండెం కృష్ణారెడ్డి, చల్లూరి మురళీధర్ రెడ్డి, మల్‌రెడ్డి దీపిక, పబ్బతి లక్ష్మణ్, మద్ది నరేందర్ రెడ్డి, రోహిణి, పాశం అర్చనదామోదర్, దేవుడి గీతావేణుగోపాల్ రెడ్డి, మండల కోటేశ్వర రావు, రమావత్ పరుశురాం, జోర్క గీతశ్రీరాములు, ఓరుగంటి సుజాత, చెవుల హరిశంకర్, సిద్దంకి కృష్ణా రెడ్డి, కందాడ అనుపమ హాజరైయ్యారు. కాగా బొర్ర అనురాధ, చెవుల స్వప్నచిరంజీవి, సామ అనుషా గైర్హాజరయ్యారు. చైర్ పర్సన్ ఎన్నిక కోసం పండుగల జయశ్రీరాజును సీపీఐ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ ప్రతిపాదించగా పాశం అర్చన బలపరిచారు. ఎన్నికల అధికారి 5 నిమిషాలు సభ్యులకు సమయం కెటాయించగా ఎవరు కూడ చైర్ పర్సన్ ఎన్నిక కోసం పోటీపడలేదు. దీంతో పోటీలో ఎవరు లేకపోవడంతో పండుగల జయశ్రీరాజును ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పి.సాయిరాం ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్ పండుగల జయశ్రీరాజును పలువురు కౌన్సిలర్లు, నాయకులు





శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె ఎన్నికల అధికారి ద్వారా ఎన్నికైన దృవ పత్రాన్ని అందుకొని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కార్యాలయంలో కమీషనర్ ఎస్.రవీందర్ రెడ్డి సమక్షంలో బాధ్యతులు స్వీకరించారు.

# దుర్గాభవానీ అనుగ్రహం చేకూరి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

## కొల్కులపల్లి తాజామాజీ సర్పంచ్, ఎంపిటిసి దంపతులు



మాడ్గుల, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 03): ఆపదల నుండి ఆదుకునే ఆదిపరాశక్తి దుర్గామాత అనుగ్రహం చేకూరి ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని మాడ్గుల మండలం కొల్కులపల్లి తాజా మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి, తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్ రెడ్డిలు ఆకాంక్షించారు. ప్రతియేటా కొల్కులపల్లిలో దుర్గామాత ఉత్సవాలను ప్రజలందరు కలిసిమెలిసి జరుపుకోవడం ఆనందకరమని వారు పేర్కొన్నారు. కొల్కులపల్లి గ్రామంలోని కనకదుర్గా ఆలయ ప్రాంగణంలో దేవీ దసరా శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవ మండపంలో తొలిరోజు గ్రామ తాజా మాజీ సర్పంచ్, ఎంపిటిసి దంపతులు దర్శించుకొని ఉత్సవకమిటి నాయకులు, భక్తులతో కలిసి అమ్మవారి కి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బికెఆర్ దంపతులు మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు వివిధ అలంకారాలతో దర్శనమిచ్చే అమ్మవారిని గ్రామస్తులు, భక్తులు దర్శించుకొని దుర్గామాత కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటి సభ్యులు, స్థానిక నాయకులు జంగయ్య,పాపయ్య, జెనిగెల దుర్గాప్రసాద్, మసున ధనయ్యనేత, రామకృష్ణారెడ్డి , సురిగి శివ గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

# మా భూమిని కాపాడండి...కావాలి రైతుల ఆందోళన



జల్ పల్లి మేజర్ న్యూస్ సెప్టెంబర్ 03)అన్యాయంగా మా భూమిని ఆక్రమిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకొని మా భూమిని కాపాడండి అని మామిడిపల్లి గ్రామానికి చెందిన కావలి రైతులు అధికారులను వేడుకుంటున్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామంలో 2007 నుంచి మామిడిపల్లి గ్రామానికి చెందిన గొండ్యాల, కోట్ల వంశస్థులకు చెందిన సుమారు 50 మంది రైతులు సర్వేనెంబర్ 99/1 లో తమ భూమిలో వ్యవసాయం సాగు చేసుకుంటున్నారు. అయితే గత రాత్రి బుధవారం తమభూమికి ఆనుకొని ఉన్న భూ యజమాని తమ పొలాలను దౌర్జన్యంగా ఆక్రమించి, తమ భూమిలో ఉన్న షెడ్డులను కూల్చివేయడం జరిగిందన్నారు. దానికి సంబం, దించి గతంలో మండల రెవెన్యూ అధికారులకు, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఫిర్యాదులు కూడా చేశామన్నారు. అన్యాయంగా మా భూమిని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్న ఆ భూ యజమానిపై అధికారులు చర్యలు తీసుకొని శిక్షించాలని కోరుతున్నారు. అందుకుగాను తాము తమ భూమి కోసం ఎంత వరకైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మా పక్కన



ఉన్న పట్టా భూ యజమాని రికార్డుల ప్రకారం సర్వే చేయించుకోవాలని కోరారు. అందులో తమ భూమి ఉంటే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అలా కాని పక్షంలో మా భూములపై అక్రమంగా ఆక్రమించే ప్రయత్నం చేస్తే సహించబోమని హెచ్చరించారు.

# మహాలక్ష్మి పథకం పత్రాలు అందజేసిన యూసుఫ్ పటేల్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03):కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మంజూరైన 500 కే గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాలను బుధవారం జల్ పల్లి మున్సిపాలిటీ సేఫ్ కాలనీలో గల రేషన్ దుకాణంలో జల్ పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరానా నాజ్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ యూసుఫ్ పటేల్, కౌన్సిలర్ యాయాయతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా యూసుఫ్ పటేల్ మాట్లాడుతూ. పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం 500 కే గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు.

# ఘనంగా దేవశరన్నవరాత్రి ఉత్సవాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 3) : శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవస్థానంలో, దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 5గంటల నుండి పంచామృతాభిషేకం, పుణ్యవచన, రాత్రి 7గంటలకు మంగళహారతులు, సహస్ర దీపాలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి పల్లకీసేవలో భక్తులకు దర్శనమివ్వడంతో ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మర్మోగింది. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు ఆలయంలో పూజ కార్యక్రమాలు, పల్లకిసేవ కార్యక్రమాలు ఉంటాయని పూజారి వామానాచార్యులు తెలిపారు.

రచ్చబండ దుర్గామాత....దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం చేవెళ్ల రచ్చబండ దుర్గామాత అమ్మవారు మొదటి రోజు బాలత్రిపురసుందరి దేవిగా భక్తులకు దర్శనమివ్వడంతో భక్తులు, మహిళలు, గ్రామ పెద్దలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. దుర్గామాత మండపం వద్ద గురువారం రాత్రి చేవెళ్ల మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండపం వద్ద ఊరడి పాండు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ధాత్రి కాలనీలో శ్రమధానంతో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 03) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 18 వ వార్డులో ఉన్న ధాత్రి హుడా లే అవుట్ కాలనీలో అక్టోబర్ 2 వ తేదీ గాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి ఇచ్చిన స్వచ్ఛహీ సేవా పిలుపునందుకొని కాలనీవాసులందరూ రోడ్లు పరిశుభ్రం చేశారు. కాలనీలోని ఖాళీ నివేశన స్థలాల్లో పెరిగిపోయి పాములకు, దోమలకు ఇతర క్రిమి కీటకాలకు నెలవుగా మారిన మొక్కలను, పోదలను తొలగించారు. కాలనీవాసులు స్వచ్ఛందంగా పాల్గొని స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# మండల ప్రత్యేక అధికారిగా సుధారాణి



కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 03): మండల ప్రతేక్య అధికారిగా మహేశ్వరం ఏడీఏ సుధారాణి గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు మండల ప్రత్యేక అధికారి బాధ్యతలు నిర్వహించిన రాష్ట్ర డిప్యూడీ డైరెక్టర్ అడిట్ అధికారి వెంకట్ స్థానంలో సుధారాణి బాధ్యతలు చేపట్టారు. ఆమెకు ఎంపీవో విజయలక్ష్మి, సూపరిండెంట్ సులోచన, ఏవో, ఏఈవో రాజులు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):బాలాపూర్ మండల్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.ఉదయం 5 గంటలకు విశ్వక్సేన పూజాలతో పుణ్యహావచనము, అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించి,భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మధ్యాహ్నం ఎడ్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.బ్రహ్మోత్సవలలో భాగంగా మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామిని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డులు పైలెట్ ప్రాజెక్టు కింద పగిడిపల్లి గ్రామం ఎంపిక

● తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్



యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 03)ః మండలం పరిధిలోని పగిడిపల్లి గ్రామం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రయోగాత్మకంగా అమలు కొరకు అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయడానికే ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేస్తున్నట్టు తెలిపారు. తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ... ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పనకు సంబంధించిన సర్వే పత్రాలను తాండూరు నియోజకవర్గంలోని పగిడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రాధాన్యతను వివరించారు. రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, రైతు బీమా, రైతు భరోసా, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్ వంటి ప్రజా సంక్షేమ పథకాలు



అర్హులైన వారందరూ ఒకే కార్డు ద్వారా ఈ సేవలు పొందడానికి వీలుగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అందజేస్తారు. ఇందుకోసం 3 నుంచి 7 వ తేదీ వరకు పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు. కుటుంబంలో సభ్యులు పెరిగినందున ప్రజలంతా కుటుంబ డిజిటల్ కార్డు కోసం వివరాలను నమోదు చేయిస్తున్నారు. ఇందులో అవసరమైన మార్పుచేర్పులు ఎప్పుడైనా చేసుకోవచ్చు. ఒక్క క్లిక్ తో కుటుంబ సమగ్ర సమాచారం ఉండాలన్న ఆలోచనతో ఈ విధానం తీసుకొచ్చారు ఒకసారి కార్డు పొందిన తర్వాత రేషన్ తో పాటు ఇతర ప్రభుత్వ సౌకర్యాలను ఎక్కడి నుంచైనా పొందడానికి వీలుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుష్పలీల,ఎమ్మార్వో అంజయ్య, ఎంపీఓ యాదయ్య, జూనియర్ అసిస్టెంట్ నవనీత, పంచాయతీ సెక్రెటరీలు ఉదయ్ కుమార్, సునీల్ కుమార్,అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా కుటుంబ డిజిటల్ కార్డు సర్వే చేపట్టాలి

● కుటుంబంలో ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేయాలి

● వికారాబాద్ ఆర్డీఓ వాసు చంద్ర



పరిగి పట్టణంలో కుటుంబ డిజిటల్ కార్డు సర్వే చేస్తున్న సిబ్బంది

పరిగి మేజర్ న్యూస్ (అక్టోబర్ 03)ః ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుటుంబ డిజిటల్ కార్డు సర్వేను పకడ్బందీగా చేపట్టాలని వికారాబాద్ ఆర్డీఓ వాసు చంద్ర అన్నారు. గురువారం పరిగి పట్టణంలోని 13వ వార్డులో జరుగుతున్న కుటుంబ డిజిటల్ కార్డు సర్వేను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కుటుంబ డిజిటల్ కార్డు సర్వేను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కుటుంబంలో ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేయాలని సూచించారు. కుటుంబంలో డేటాను పూర్తిగా సేకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆనంద్ రావు, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, రెవెన్యూ సిబ్బంది శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది మహేందర్, దశరథ్ , ఆర్పీ నుస్రత్, కాంగ్రెస్ పార్టీ పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, జిల్లా కార్యదర్శి హన్మంతు ముదిరాజ్, నాయకులు గనేమోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కుటుంబ డిజిటల్ సర్వే కార్డు ను పర్యవేక్షిస్తున్న వికారాబాద్ ఆర్డీఓ వాసు చంద్ర.

# ఎయిడ్స్ సంబంధిత మరణాలను తగ్గించేందుకు ఐసిటిసి వాహనాలు ఉపయోగపడతాయి

● అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03)ః ఎయిడ్స్ సంబంధిత మరణాలను తగ్గించేందుకు ఐసిటిసి సంచార వాహనాలు ఉపయోగపడతాయని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఐ సి టి సి సంచార వాహనాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: టి.రఘునాథ స్వామి తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాధిక గుప్తా మాట్లాడుతూ... న్యాకో మార్గదర్శకాల ప్రకారం టిఎస్ఎసిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హైదరాబాద్ వారు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ఐసి టి సి మొబైల్ వాహనాన్ని



అందజేయడం జరిగిందని అన్నారు. నేషనల్ ఎయిడ్స్ మరియు ఎస్టిడి కంట్రోల్ ప్రోగ్రాం (ఎన్ఎసిపి) లో భాగంగా, కొత్త హెచ్ ఐ వి ఇన్ఫెక్షన్లు మరియు ఎయిడ్స్ సంబంధిత మరణాల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా ఈ వాహనాలు ఉపయోగపడతాయని అన్నారు ఈ సంచార వాహనాలు జిల్లాలోని గ్రామాలలో తాత్కాలిక క్లినిక్ లుగా పనిచేసి వైద్య సేవలు అందిస్తాయని అన్నారు. తద్వారా ఎస్టిడి చికిత్సలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు, సంప్రదింపులు, రక్త నమూనాల సేకరణ నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్: శ్రీదేవి (ఎన్ టీఈపి, ఎయిడ్స్ మరియు కుష్ఠవ్యాధి), డిషా బృందం మరియు డీఎంహెచ్ఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ ఛైర్మెన్ ముకుంద అశోక్ కుమార్



పరిగి పట్టణంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ ముకుంద అశోక్ కుమార్

పరిగి మేజర్ న్యూస్ (అక్టోబర్ 03)ః పరిగి పట్టణ కేంద్రంలోని బార్పేట్ హనుమాన్ మందిర్‌లో కొలువుదీరిన బాల త్రిపుర సుందరి అలంకరణలో దుర్గమ్మ మాత అమ్మవారికి పరిగి మున్సిపల్ ఛైర్మెన్ ముకుంద అశోక్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కావలి యాదయ్య, ఆంజనేయులు, సత్యమ్మ, స్వరూప, భాగ్య లక్ష్మి, వెంకటేష్, పవన్, ఆలయ పూజారి పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం... ఇచ్చిన ప్రతి హామి నెరవేర్చేది కాంగ్రెస్ ఒక్కటే.

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరశురాంరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పరిగి మండల అధ్యక్షుడు పరశురామ్ రెడ్డి

పరిగి మేజర్ న్యూస్ (అక్టోబర్ 03)ః ఇది ప్రజా ప్రభుత్వమని, ఇచ్చిన ప్రతి హామి నెరవేర్చేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరశురాంరెడ్డి అన్నారు. గురువారం పరిగి మండలంలోని , మిట్ట కోడూర్, లక్మాపూర్, గోవిందా పూర్, చిగురాల్ పల్లి, గ్రామాలలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో కలిసి రూ.500 గ్యాస్ సిలిండర్ పథకం పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలలో భాగంగా ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకుందని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఆరు గ్యారంటీలో భాగంగా గృహజ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును ప్రజా ప్రభుత్వం ఇస్తుందని గుర్తు చేశారు. నిరుపేదలకు వైద్యం కోసం పది లక్షల రూపాయలు ఉచిత వైద్యం కొరకు



రూ.500కే గ్యాస్ సిలిండర్ పత్రాలను అందజేస్తున్న పరశురామ్ రెడ్డి

ఆరోగ్యశ్రీ పొడిగించడం జరిగిందన్నారు. నిరుపేదల కోసం రూ.500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ ఇస్తున్నమని పేర్కొన్నారు. రైతుల కోసం, రైతు బాగు కోసం, రైతుల ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి,రైతులకు రుణ విముక్తిని చేసి, రైతుల ముఖాల్లో చిరునవ్వును చూపించిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. అదేవిధంగా అతి త్వరలోనే పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీలు వేసి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టి ఇస్తామని తెలిపారు. త్వరలోనే రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు పెన్షన్లు లేని వారికి పెన్షన్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. ప్రజలు, రైతులు అందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డిలకు ఎల్లవేళలా అండగా ఉండాలని ప్రజలను కోరారు. రాబోయే గ్రామ పంచాయతీ, ఎంపిటిసి , జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించుకొని సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే టీఆర్ఆర్ రుణం తీర్చుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి శశిధర్ రెడ్డి. ఎస్టీ సెల్ అధ్యక్షులు తౌరియా నాయక్, పరిగి బీసీ సెల్ అధ్యక్షులు చిన్న నరసింహులు, రాజా పుల్లారెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ శ్రీనివాస్, జాంగిర్, అనంతయ్య, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, రాజలింగం, వెంకటయ్య, పార్వతి రెడ్డి, సందీప్ రెడ్డి, సిహెచ్. వెంకటయ్య, శ్రీనివాస్, ఎండి సలీం, రామచంద్రయ్య, గౌస్, మనోహర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బాలరాజ్, రమేష్, సత్తయ్య, రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చెల్లాపూర్‌లో ఘనంగా దుర్గ మాత ప్రతిష్టాపన



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 03)ః మండలం లోని చెల్లాపూర్ గ్రామం లో దేవి నవరాత్రి ఉత్సహాల్లో భాగంగా దుర్గ మాత ను ప్రతిష్టపాన చేశారు. ముందుకు శివాజీ విగ్రహం నుండి హనుమాన్ టెంపుల్ దగ్గర ర్యాలీ నిర్వహించరు. ఈ సందర్బంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ మా గ్రామంలో మొట్టమొదటిసారిగా దుర్గామాతను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ఈ అమ్మవారు ఏర్పాటుతో చల్లాపూర్ గ్రామం సస్యశ్యామలంగా ఉండాలని కోరారు. ఈ అమ్మవారు తొమ్మిది రోజులు తొమ్మిది రకాలుగా ప్రజలకు దర్శనం ఇవ్వనున్నారని అన్నారు. మొట్ట మొదటి సారిగా విగ్రహం గడ్డం బ్రదర్స్ ఇప్పించారు. వారి కుటుంబం ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్, మాజీ రైతు సమన్వయ జిల్లా మెంబర్ మల్లేశం, మాజీ సర్పంచ్ శరణయ్య, మాజీ సర్పంచ్ కిష్టమ్మ బాలరాజ్, లింగప్ప, మాజీ జడ్పిటిసి పకీరప్ప, అల్లాపురం రమేష్, కోస్గి రామకృష్ణ, 6టీవీ రిపోర్టర్ రాజప్ప, రాజ్ న్యూస్ రిపోర్టర్ శేఖర్, ఏబీఎన్ రిపోర్టర్ హనుమంతు, సూర్య రిపోర్టర్ శ్యాంసుందర్, కే నరేష్, యు నర్సింలు, మాజీ వార్డ్ మెంబర్స్ సుంకర శ్రీనివాస్, ఉడికే బస్వరాజ్,వద్ది శివరాజ్, గడ్డం వెంకటప్ప, గడ్డం రాములు దుర్గ మాత కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# 9న ప్రభుత్వ చీఫ్ విఫ్‌గా బాధ్యతలు చేపట్టనున్న పట్నం

● మండలి చెర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి చేత బాధ్యతలు చేపట్ట నున్న పట్నం ● హాజరు కానున్న ప్రముఖులు

● సరైన బాధ్యతలు నిర్వహిస్తా : సూర్యతో పట్నం వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 03): మాజీ మంత్రి, ప్రస్తుత ఉమ్మడి రంగ రెడ్డి జిల్లా ఎమ్మెల్సి మరియు ప్రభుత్వ చీఫ్ విఫ్ గా నియామకం ఐన పట్నం మహేందర్ రెడ్డి ఈ నెల తొమ్మిది దోవ తేదీన చీఫ్ విఫ్‌గా బాధ్యతలు చేపట్టాను న్నారు. నిన్న గురువారం నాడు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిని పట్నం మహేందర్ రెడ్డి కలిసిన విషయం తెలిసిందే ప్రభుత్వం నుండి ఆదేశాలు రావడంతో బాధ్యతలు చేపట్టానున్నారు. శాసన మండలి చెర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి చేత మహేందర్ రెడ్డి బాధ్యతలు తీసుకోనున్నారు పట్నం మహేందర్ రెడ్డిని చీఫ్ విఫ్‌గా నియమి స్తూ ప్రభుత్వం మా ర్చి నెల 15వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. సీఎంతో పాటు



స్పీకర్ అందుబాటులో లేకపోవడంతో బాధ్యతలు చేపట్టడానికి కొన్ని నెలలు గ్యాబ్ వచ్చింది. ఎట్టకేలకు 9వ తేదీన శాసన మండలిలో బాధ్యతలు చేపట్ట నున్నారు ఇప్పటికే పట్నం కు మొదటి ఫ్లోర్ లో కార్యాలయంను ఏర్పాటు చేశారు బాధ్యత లు చేపట్టే రోజు స్పీకర్‌తో పాటు పలువురు మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా చీఫ్ విఫ్‌గా బాధ్యతలు చేపట్టబోతున్న పట్నం మహేందర్ రెడ్డి గురువారం నాడు తాండూరు సూర్య ప్రతినిధితో మాట్లాడారు. ప్రజా సమస్య ల పరిస్కారం కోసం సరైన సూచనలు, సలహాలు ఇస్తా అని అన్నారు తాను సరైన బాధ్యతలు నిర్వహిస్తూ ముందుకు సాగుతా అని మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందించేందుకు డిజిటల్ కార్డులు

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (అక్టోబర్ 03)అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన పదో వార్డు విటాయిపల్లి గ్రామంలో ఆయన సర్వే పత్రాలను విడుదల చేసి కార్డు ప్రాధాన్యతను వివరించారు. అనంతరం మాట్లాడుతూ వన్ స్టేట్ - వన్ కార్డు ఆలోచనతో చేపట్టిన ఈ కార్డు బహుళ ప్రయోజన కార్డుగా ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి 30 రకాల సమాచారం సేకరించి కార్డులో పొందుపరచనున్నట్లు ఆయన వివరించారు. అర్హులందరికీ ఒకే కార్డు ద్వారా అన్ని రకాల సేవలు అందించడానికి వీలుంటుంది అన్నారు. కార్డు పొందిన ప్రతి కుటుంబం రేషన్‌తో పాటు ఇతర ప్రభుత్వ సౌకర్యాలు ఎక్కడినుండైనా పొందవచ్చునని, ప్రజలంతా కార్డు కోసం తమ వివరాలను నమోదు చేయించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ గోపి రామ్, తహసిల్దార్ లలిత, మున్సిపల్ కమిషనర్ వసంత, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## డిజిటల్ కార్డు సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

● కొడంగల్‌లో సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



కొడంగల్‌లో డిజిటల్ కార్డు సర్వేను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 3): ప్రతీ ఒక్కరికీ గుర్తింపు కోసం ఆధార్‌కార్డు ఉన్నట్టే ప్రతీ కుటుంబానికి ఒక డిజిటల్ కార్డు ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను అధికారులు పకడ్బందీగా చేపట్టాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. గురువారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు ఇంద్రానగర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ తదితరులతో కలిసి డిజిటల్ కార్డు సర్వేను పరిశీలించారు. ప్రభుత్వం జిల్లాలో 9 ప్రాంతాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడంతో బృందాల వారీగా సర్వే కొనసాగుతుందని తెలిపారు. సర్వేకు వచ్చిన అధికారులకు ప్రజలు వారి కుటుంబాలకు సంబంధించిన అన్నీ వివరాలను సమగ్రంగా తెలియజేయాల న్నారు. డిజిటల్ కార్డు సర్వే విజయవంతంగా నిర్వాహణకు అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. సర్వే బృందాలకు తహసీల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్‌లు టీం లీడర్‌లుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సన్మాన సభను విజయవంతం చేయాలి

● ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 3) : ఉపాధ్యాయుల సన్మాన సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 5న చేవెళ్ల నియోజకవర్గంలోని ఉపాధ్యాయులందరికి మల్కాపూర్ స్టేజీ సమీపంలో పద్మావతి కన్వెన్షన్ హాల్‌లో సన్మాన సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, మేధావులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



# ప్రభుత్వ ఉద్యోగం పేరిట మోసం చేసిన వ్యక్తుల అరెస్ట్


● ఫేక్ అపాంయింట్ లెటర్ చూపించి

రూ.8లక్షలు కాజేసిన వైనం

మేడిపల్లి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 03):రాజకీయ పలుకుబడి వుందని ప్రభుత్వ, రెవెన్యూడిపార్ట్‌లో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి మోసం చేసి డబ్బులతో ఉడాయించిన పలువురిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించిన సంగటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడిపల్లి విహారిక కాలనీలో నివాసముంటున్న గోపాల్ కు తన స్నేహితులైన నగరంలోని వనస్థలిపురంకు చేందిన బూసి ప్రవీన్ రెడ్డి(25), సాయి(25)శాలిబండకు చెందిన కిరన్ కుమార్ రెడ్డి(38) ఇసిఎల్ కి చెందిన వంచ ప్రవీన్. వేణు, సంజీవ్ లు కలిసి రాజకీయ నేతలతో పరిచయం ఉందని గోపాల్తో తన భార్యశ్రావణికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి ప్రలోభపెట్టి నమ్మించి కొన్ని రోజుల తర్వాత ఫేక్ నకిలీ నియామక పత్రాన్ని చూపించి బాధితునివద్ద నుంచి రూ.8 లక్షలు కాజేసి ఉడాయించారు. ఫేక్ అపాయింట్మెంట్ లెటర్ అని తెలుసుకున్న బాదితుడు గోపాల్ దంపతులు పిర్యాదు మేరకు కేసు సమోదు చేసుకున్న పోలీసులు బుధవారం పీర్జాదిగూడ కమాన్ వద్ద నిందితులు భూస ప్రవీన్, కిరన్ కుమార్ రెడ్డి,వంచ ప్రవీన్లను అదుపులోకి తీసుకుని ఒక కారు,మూడు సెల్ పోన్లు.గ్రీన్ పెన్, కలర్ ప్రిట్టర్,ఫేక్ అపాయింట్ మెంట్ లెటర్ స్వాదీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు.వారు ఇదివరకు పలు కేసుల్లో జైలుకెల్లి వచ్చివారని పోలీసులు తెలిపారు.




## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు



సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్చం అందిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (అక్టోబరు 3): వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియామకమైన బొంరాస్‌పేట్ మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన రాజేశ్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. గురువారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా సీఎంకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా కొడంగల్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధికి కృషి చేయడంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, సీనియర్ నాయకులు రాంచంద్రా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు అంజిల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి మల్లికార్జున్, పార్టీ సీనియర్ నాయకులు మల్లేశం, శాలివాహన మండల అధ్యక్షుడు కిష్టప్ప, రమణారెడ్డి, భీమయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓవరాల్ పోటీల్లో 2వ స్థానంలో నిలిచిన మేడ్చల్

### క్యాష్ ప్రైజ్ అందజేసిన సి.ఎం.రేవంత్ రెడ్డి




క్యాష్ ప్రైజ్‌ను అందజేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03): రాష్ట్రంలో గత సంవత్సరం 2023 లో నిర్వహించిన సీ.ఎం కప్ క్రీడా పోటీలలో (ఓవరాల్ పోటీలలో) రెండవ స్థానంలో నిలిచిన మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా క్రీడాకారులకు సి.ఎం రేవంత్ రెడ్డి గురువారం హైదరాబాద్ లోని ఎల్.బి.స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో క్యాష్ ప్రైజ్ అందజేశారు. అలాగే ఈ సంవత్సరం సీఎం కప్ - 2024 టార్చ్ రిలే ప్రోగ్రాంని ప్రారంభించి, అన్ని జిల్లాలకు షెడ్యూల్ ను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ శాఖ అధికారి గోపాల్ రావు, సిబ్బంది సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు. బహుమతులు గెలుచుకున్న క్రీడాకారులకు ఆయన అభినందనలు తెలిపారు.

## కేంద్ర మంత్రిని కలిసిన కొలన్ శంకర్ రెడ్డి



కేంద్ర మంత్రి జీ.కిషన్ రెడ్డిని కలిసిన కోలన్ శంకర్ రెడ్డి.

బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 03):గురువారం నాడు కేంద్ర మైనింగ్ బొగ్గు ఘనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా కలిసి ఆయనకు ప్రత్యేకమైన బాలాపూర్ లడ్డు ప్రసాదం అందజేయడం జరిగిందని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి తెలిపారు. ఆయన గురువారం మీడియా వారితో మాట్లాడుతూ... మరికొద్ది రోజుల్లో భారత ప్రధాని నరేంద్ర మోడీని కలిసి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బాలాపూర్ లడ్డూను అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతకుముందు లడ్డుతో సమానంగా మరింత లడ్డును తయారు చేయించి తన అభిమానులకు, పాత్రికేయులకు, రాజకీయ నాయకులకు పలువురు ప్రముఖ లకు అందజేయడం జరుగుతుందని శంకర్ రెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం బాలాపూర్ లడ్డు విజేతగా భారతీయ జనతా పార్టీ నాయకులు కొలన్ శంకర్ రెడ్డి గెలుచుకోవడం తెలిసిన విషయమే ఆది దేవుని ప్రసాదం అందరికీ అందేటట్లు ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సూర్య ప్రకాష్, గోవర్ధన్ రెడ్డి ,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పండుగలకి ఊరు వెళ్తున్నారా... తస్మాత్ జాగ్రత్త

**● ఆధామరిస్తే అంతే సంగతులు ● ఇంటి తలుపులు లాక్ వేసి, కరెంటు ఉండేలా చూసుకోవాలి ● సెంట్రల్ లాక్ ఉంటే మేలు ● నగదు, విలువైన వస్తువులు ఇంట్లో పెట్టొద్దు ● ఒంటరి ఇండ్లు, అపార్ట్మెంట్లపై ప్రత్యేక దృష్టి ● తాళం వేసి పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వండి ● దసరా పండుగకు ఊర్లకు వెళ్లే వారికి మేడిపల్లి పోలీసుల సూచన**

మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 03)ః విజయదశమి పర్వదినాన్ని జరుపుకొనేందుకు ఇతర ప్రాంతాల నుంచి బ్రతుకుదెరువు కోసం హైదరాబాద్ కి వచ్చిన ప్రజలు తమ గ్రామాలకు వెళ్లడానికి సిద్ధమవుతున్నారు. ప్రతి సంవత్సరం జంట కార్పొరేషన్ ల్ల తో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చి స్థిరపడిన వారు సైతం తమ గ్రామాలకు వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి దసరా సంబరాల్లో పాల్గొనటం జరుగుతుంది. ఇప్పటికే పిల్లలందరికీ తమ పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో పండుగకు వారం రోజుల ముందే తమ గ్రామాలకు వెళ్ళడానికి సమాయత్తమ్ అవుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామాలకు వెళ్లే వారు తమ ఇళ్లకు తాళాలు వేసి వెళ్తే ఇదే అదునుగా భావించే దొంగలు ఇళ్లలోకి చొరబడి చోరీలకు పాల్పడే అవకాశం ఉందని, ఇంట్లో విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలు, నగదు దొంగల పాలు కాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని మేడిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి సూచిస్తున్నారు. ఊర్లకు వెళ్లే వారంతా ఖచ్చితంగా స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే దీంతో పెట్రోలింగ్ గస్తీని పెంచేందుకు ఉపయోగపడుతుందని సూచించారు. ఈ ఏడాది దసరా పండుగకు జీరో క్రైమ్ రేట్ సాధించేందుకు మేడిపల్లి పోలీసులు రెడీ అవుతున్నారు. దసరా పండుగకు బోడుప్పల్, పీర్జాదిగూడ జంట కార్పొరేన్ల ప్రజలు భారీగా ఊర్లకు పయనం అవుతునట్లుగా తెలుస్తోంది. విలువైన వస్తువులను వెంట తెసుకెళ్లడం కానీ లేదా బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలని పోలీస్ లు సూచిస్తున్నారు. లేదంటే ఇదే అదునుగా భావించి దొంగలు తాళం వేసిన ఇళ్లల్లో రెచ్చిపోయే అవకాశం లేకపోలేదని, ఇలాంటి ఘటనలకు ముందుగానే చెక్ పెట్టేందుకు మేడిపల్లి పోలీసులు యోచిస్తున్నామని, ప్రజలు కొన్ని సూచనలు, సలహాలు జాగ్రత్తలు పాటిస్తే నష్టం వాటిల్లకుండా నివారణ చర్యలు చేపట్టవచ్చునని మేడిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి తెలిపారు.

**నిరంతరం గస్తీ ముమ్మరం**
**: మేడిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి**




తాళం వేసిన ఇళ్లకు పోలీసులు మూడు షిఫ్టుల వారీగా బందోబస్తును కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని, రాత్రి, పగలు, ఉదయం ఇలా మూడు షిఫ్టుల వారీగా తాళం వేసిన ఇళ్లపై నిఘా పెట్టి వారం రోజుల పాటు కాలనీలు, బస్తీలకు ఎవరైనా కొత్త వారు వస్తున్నారా? అనుమానితులు సంచరిస్తున్నారా? అనే కోణంలో గస్తీని ముమ్మరం చేస్తున్నట్లు సీఐ గోవింద్ రెడ్డి తెలిపారు. రాత్రి సమయంలో విధులు నిర్వర్తించే, పోలీసులు వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తారని ప్రజలు పోలీస్ లకి సహకరించి వివరాలను తెలుపాలని, వారం రోజుల పాటు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఎవరైనా అనుమానితులు కనిపించిన వెంటనే 100 కి డయల్ చేసి సమాచారం ఇవ్వాలని మేడిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి సూచించారు.

# క్రిస్టియన్ జాతర ప్రాంగణాన్ని సందర్శించిన క్రిస్టియన్ మైనార్టీ కమిషన్ చైర్మెన్ దీపక్ జాన్

**● జాతర నుండి వచ్చే ఆదాయాన్ని ఎక్కడికో తీసుక పోతుండ్రు ● ప్రాంతాన్ని ఎలాంటి అభివృద్ధి చేయడం లేదు ● కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకువచ్చిన గ్రామస్తులు, అధికారులు**




ధారూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03)ః తెలంగాణ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ దీపక్ జాన్, ఎండి సబిత లతో కలిసి గురువారం స్టేషన్ ధారూర్ క్రిస్టియన్ జాతర ప్రాంగ ణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జాతర కమిటీ సభ్యులు, స్థానిక అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతర ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉండేలా చూడాలని జాతర కమిటీ సభ్యులకు తెలిపారు. గ్రామపంచాయతీ వర్కర్లను పెట్టి జాతర ప్రాంగణంలో శానిటైజేషన్ చేయిస్తున్నారని, కాబట్టి వారికి సరిపడా డబ్బులు కమిటీ నుండి కేటాయించాలని కమిటీ సభ్యులకు ఆయన తెలిపారు. జాతర లో పెట్టే దుకాణ సముదాయాల వారి నుండి క్రిస్టియన్ జాతరకు సంబంధించిన వారు కొందరు దుకాణా సముదాయ దారులను ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారని, ఒక చిన్న టీ కొట్టు, హోటల్ పెట్టుకున్న కూడా 5000 రూపాయల నుండి 25000 రూపాయల వరకు ఎలాంటి రసీదు లేకుండా డొనేట్ చేసినట్లు పేరుతో వ్యాపారుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని వారి దృష్టికి తీసుకువచ్చారు. దోర్నాల్ గ్రామ నాయకులు వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ నుండి డబ్బులు ఖర్చు చేసి జాతర పరిసర ప్రాంతంలో శానిటైజేషన్ చేసినప్పటికీ పంచాయతీకి ఎలాంటి డబ్బులు ఇవ్వలేదని ఆయన కమిటీ సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీఓ షఫీ ఉల్లా ఖాన్ మాట్లాడుతూ మండల అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ వర్కర్లు వివిధ శాఖల అధికారులు పనిచేసినప్పటికీ అధికారులకు జాతర కమిటీ వారు ఎలాంటి వసతులు కల్పించడం లేదని వారి దృష్టికి తీసుకువచ్చారు. గతం లో కూడా తామే టెంట్, భోజనం, మాస్కులు వంటి సదుపాయాలను మేమే సమకూర్చుకున్నామని వారి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన స్పందిస్తూ అధికారులకు వసతులు సమకూర్చాలని జాతర కమిటీ నిర్వాహకులకు తెలిపారు. జాతరలో గ్రామ పంచాయతీలకు సంబంధించిన వాటా వచ్చే విషయమై గ్రామపంచాయతీ చట్టంలో గల వాటా వివరాలను రిపోర్ట్ చేసి పంపాలని ఆయన పంచాయతీ అధికారులకు తెలిపారు. వీరు వెంబడి క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఎండి సబిత, బిషప్, ఎంపీడీవో నరసింహులు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# ప్రెస్మీట్ అంటేనే తిట్లపురాణం, శాపనార్థాలా...?

**● ఇరువర్గాలా పరస్పర అరోపణాలా?**

మర్పల్లి, మేజర్న్యూస్ (అక్టోబర్03)ః ఇటీవల మర్పల్లి మండలంలో ప్రెస్మీట్లతో రాజకీయా వేడి భగ్గుమంటుంది. ఇరు పార్టీల మధ్య పచ్చని గడ్డి వేస్తే బగ్గు మనేస్థాయికి వచ్చింది. ప్రెస్మీట్ అంటేనే తిట్లపురాణం, శాపనార్థాలా అని కొందరు మేధావులు చర్చించుకుంటున్నారు. ఏ ఇద్దరు కలిస్తే చాలు మండలంలోని రాజకీయం గురించే చర్చ సాగుతుంది. మండలంలోని పట్లూర్ గ్రామంలో ఓ గుర్తు తెలియనీ శవం లభ్యం కావడంతో పోలీసులు అదే గ్రామానికి చెందిన ఓ ఇద్దరు యువకులను విచారణ నిమిత్తం తీసుకు రావడం దాంతో మా అమాయకపు కార్యకర్తలను ఎలా తీసుకొస్తారనీ బిఆర్యస్ పార్టీ నేతలు పోలీసుల పై కాంగ్రెస్ నాయకుల పై అటు, ఇటు కానీ అందుబాటులో లేని స్పీకర్ను నిందించడం దానితో మొదలైనా రాజకీయ వేడి చివరకు సోషల్ మిడీయాలో తిట్ల పురాణం కొనసాగుతూనే ఉంది. ఆ పురాణం అట్లుంచి ఓ వర్గం వారు మాజీ ఎమ్మేల్యేకు బోన్క్యాన్సర్ వచ్చింది అనడం, మరో వర్గం స్పీకర్కు స్టంట్ పడిందీ అంటూ శాపానార్థాలు పెట్టడం పై పలువురు రాజకీయ మేధావులు ఇదెక్కడి రాజకీయంరో బాబు అభివృద్ధిని మరవడం, సంక్షేమం అభివృద్ధి ఎక్కడనీ




నిలదీయడం మరిచారా ఈ తిట్ల పురాణాలు, శాపానార్థాలా. రాజకీమంటూ అని చర్చిస్తూన్నారు. మరీ ఈ శాపనార్థాలు మాజీ ఎమ్మేల్యేకు, కానీ ప్రస్తుతంఅత్యున్నత హోదాలో ఉన్న స్పీకర్ ప్రసాద్కుమార్కు గానీ తెలిదా శాపనార్తాలు దీవనాలా కనిపిస్తూన్నాయా అంటూ కొందరు గుసగుసలాడుకుం టున్నారు. అభివృద్ధి గురించి ప్రశ్నించే వారు లేక పోవడం, ఉన్నా ఆరోపనలకే పరిమితం కావడం, అధికారా హోదాలో ఉన్న వారు అభివృద్ధిని ప్రజలకు వివరించడం సంక్షేమాలు రానివారికి ఎలా వస్తాయి, కాంగ్రెస్ పాలనా వచ్చి 100 రోజులైనా అభివృద్ధి ఎక్కడా రుణమాఫీ ఎక్కడా అంటూ రైతులు, బాధపడడం వారికి ఓదార్చే వారు లేక రైతులు విఛారిస్తూ కాలం గడుపుతుతున్నామనీ కొందరు పేర్కోంటున్నారు.



చీర్యాల్ ఆలయంలో మహాలక్ష్మీ అవతారంలో అమ్మవారు.

శ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని ఆలయ ఫౌండర్ అండ్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ మరియు ధర్మకర్త శ్రీహరి గారి చేతుల మీదుగా వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు మహాలక్ష్మి అవతారంలో భక్తులకి అమ్మవారు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.... కీసర, మేజర్న్యూస్ః

## సిసి కెమెరాల నిర్వాహణపై చైర్మన్ చంద్రారెడ్డి సమిక్ష




కీసర, మేజర్న్యూస్ః నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అద్యక్షతన సిసి కెమేరాల నిర్వహణపై సమీక్ష జరిగింది. సమీక్షలో భాగంగా చైర్మన్ మాట్లాడుతూ ఇంతకు ముందు సిసి కెమేరాల నిర్వహణ చేసిన ఏజెన్సీతో ఎప్పటికీకప్పుడు నిర్వహణ పనులు చేయించాలని సూచించారు. ప్రతి వారము చేసే పనికి సంబంధించిన రిపోర్టు సంబంధిత అధికారులకు ఇవ్వాలని ఇలా చేస్తే దొంగతనాలు అరికట్టవచ్చని సిఐ వెంకటయ్య సూచించారు. ఈ కార్యక్రమములో కమిషనర్ ఏ.నాగమణి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధర్శనం రఘు, మేనేజర్ చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

## కుటుంబ ప్రామాణిక సర్వేకు ప్రజలు సహాకరించాలి వికారాబాద్ అదనపు కలెక్టర్ సుధీర్ వెల్లడి



అవగహన కల్పిస్తున్న అదనపు కలెక్టర్ సుధీర్.

మర్పల్లి, మేజర్న్యూస్ (అక్టోబర్03)ః ప్రజల కటుంబ ప్రామాణిక సర్వేలు గురువారం నుండి 7వ తేది వరకు సర్వేలు నిర్వహించే అధికారులకు ప్రజలు సహాకరించాలనీ వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సధీర్ తెలిపారు. మర్పల్లి మండలంలోని కుడుగుంట గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైనా కుటుంబ డిజిల్ సర్వేలను గురువారం ఆయన తహాశీల్దార్ మునీరోద్దీన్, ఎంపిడిఓ రాజమల్లయ్యలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు అవగహాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అధికారులు మీ ఇంటికి వచ్చినప్పుడు వారు అడిగే సమాఛారాన్ని పూర్తిగా తెలపా లని అన్నారు. ఈ సర్వే ఆధారంగానే ప్రభూత్వ సంక్షేమ పథకాలు అందుతాయనీ తెలిపారు. ఒక వేళ సమాచారం తప్పుగా ఉన్నట్లైతే పథకాలు అందవనీ ఆయన తెలిపారు. జీవనోపాధి కోసం ఇతర గ్రామాలకు వెళ్ళిన కూడా సమాచారం ఇవ్వాలనీ తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ఎం.కృష్ణారెడ్డి, జి.రాములు యాదవ్, టి.సురేశ్, ఎం. సురెశ్, రామేశ్వర్, ఫస్సీ, దివాకర్, మధూకర్రెడ్డి, జిల్లా కార్యదర్శి యు.రవిందర్ తదితరులు మాట్లాడుతూ.... ప్రసాద్కుమార్ ఎన్నికలలో ఇచ్చిన హామి మెరకే కుడుగుంట గ్రామాన్ని గ్రామ పంచాయతీగా చేశారనీ, కాంగ్రెస్ పార్టీ గతంలో నుండి కూడ చేసేదే చెప్పుతాం, చెపిదే చేస్తామనీ వారు అన్నారు. ఈ సర్వేల ఆదారంగానే ఇక నుండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వస్తాయనీ అధికారులకు సహాకరించి పూర్తి వివరాలు ఇవ్వాలనీ వారు సూచించారు.



## పేదలకు అందని ద్రాక్షగా కార్పొరేట్ వైద్యం, ఆరోగ్య శ్రీ దండగేనా : అఖిలభారత యువజన సమాఖ్య



తుర్కయంజాల్, మేజర్ న్యూస్, (అక్టోబర్ 3) : తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందడం లేదని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శివకుమార్ గౌడ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందని ద్రాక్ష గానే మిగిలిపోయిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సంపూర్ణమైన ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.కాని నేడు ప్రైవేటు హాస్పిటల్ లో ఆరోగ్య శ్రీ పేరు వింటేనే అడ్మిట్ చేసుకోకుండా ప్రథమ చికిత్స కూడా చేయని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని అన్నారు.మారుమూల గ్రామాలలోని ప్రజలు అత్యవసర పరిస్థితులలో వచ్చినా కూడా మా దగ్గర పడకలు లేవు, ఐసీయూలో ఖాళీగా లేవు అని సమాధానం చెప్తున్నారన్నారు. ప్రజలు నగరానికి వచ్చి దిక్కుతోచని పరిస్థితులలో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,చాలి, చాలని జీతాలతో బతుకుతున్న మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్యం భారంగా తయారయిందన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో భద్రతగా నిలబడే పోలీస్ అధికారులకు కూడా ఆరోగ్య భద్రత కరువైందని , ప్రభుత్వం వారికి వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చే ఆరోగ్య భద్రత కార్డు ప్రస్తుతం ఏ హాస్పిటల్లో కూడా చెల్లడం లేదన్నారు. తూ.తూ.. మంత్రంగా తీసుకుంటున్న ప్రైవేటు హాస్పిటల్స్ కొన్ని మాత్రమే ఉన్నాయని, నిరంతరం ఉద్యోగాలు చేస్తూ ఇటు ప్రజలకు అటు పాలకులకు భద్రత కల్పించే పోలీసులకే భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా పాలన పేరుతో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం ఇవ్వాలని అఖిల భారత యువజన సమైక్య తరపున డిమాండ్ చేశారు.

# మెథడిస్ట్ ఎంవైఎఫ్ స్పోర్ట్స్ జాతర...

**-ఉత్సాహంగా పాల్గొన్న యువతి యువకులు -ఆటలతోనే ఆరోగ్యం మెరుగుపడుతుంది**

**-మొయినాబాద్ మెథోడిస్ట్ జిల్లా అధికారి రేవరెండ్ విజయరావు -మేము సైతం అంటూ సహకరించిన మెథడిస్ట్ ఓల్డ్ స్టూడెంట్స్**



మొయినాబాద్ మెథొడిస్ట్ ఎం వై ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెథొడిస్ట్ యూత్ ఆటల పోటీల జాతర మూడో రోజు నిర్వహించారు గత మంగళవారం రోజున ప్రారంభమైన పోటీలు గురువారం అట్టహాసంగా జరిగాయి మొయినాబాద్ మెథడిస్ట్ జిల్లా క్రింద 29 చర్చిల నుంచి యువకులు మెథడిస్ట్ సంఘాల పెద్దలు పెద్ద ఎత్తున ఆటల పోటీలో పాల్గొని వారి ఉత్సాహాన్ని చూపించారు ఈ కార్యక్రమానికి మేము సైతం తోడుంటామంటూ ముందుకు వచ్చిన మెథోడిస్ట్ పాఠశాల పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందించారు దీంతో మొయినాబాద్ బీజాపూర్ రహదారి పక్కన ఉన్న మెథడ్ గ్రౌండ్లో ఆటల పోటీ లో పాల్గొనడానికి వచ్చిన జన సంద్రాన్ని చూసి అంత ఆశ్చర్యపోయారు ఈ కార్యక్రమానికి మొయినాబాద్ మెథడిస్ట్ జిల్లా లో ఉన్న మెథడిస్ట్ చర్చి సంఘంలోని యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు మొయినాబాద్ మెథడ్ జిల్లా ఎం వై ఎఫ్ ఆటల పోటీల్లో వాలీబాల్ క్రికెట్ త్రోబాల్ చెస్ క్యారమ్స్ 100 మీటర్స్ రన్నింగ్. బైబిల్ క్విజ్ తగ్గఫర్, పోటీలను నిర్వహించారు మొత్తం ఈ ఆటల పోటీలకు వివిధ సంఘాల నుండి క్రికెట్ ఆడటానికి 20 టీంలు, వాలీబాల్ ఆటకు 12 టీంలు త్రో బాల్ ఆడటానికి 6 టీంలు, చెస్ నాలుగు టీం లో, క్యారమ్స్ నాలుగు టీంలు, గా వచ్చి పాల్గొని గురువారం వరకు లీడ్ మ్యాచ్ అయిపోయి, రేపటినుండి క్వార్టర్ ఫైనల్స్ సెమి ఫైనల్స్ నిర్వహించినట్లు తెలిపారు , అదేవిధంగా రేపటి కార్యక్రమాలకు మెథడ్ హెచ్ఆర్సి హైదరాబాద్ రీజినల్ కాన్ఫరెన్స్ బిషప్ డాక్టర్ ఎమ్ఏ దానియల్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు, మెథడిస్ట్ మొయినాబాద్ నుండి బ్లడ్ డొనేషన్ క్యాంప్ ని కూడా నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమం నిర్వహించినవారు మొయినాబాద్ మెథడ్ ఈస్ట్ జిల్లా ఎంవైఎఫ్ కమిటీ అధ్యక్షుడు ప్రణయ్, ఉపాధ్యక్షుడు నందు, సెక్రటరీ కిషోర్ ,ట్రెజరర్ దీపక్, ఎరిక్, నికిత, నితీష, దీపిక, బ్యూలా, ప్రణీత్, అడ్వైజర్లు రాహుల్, ప్రభు చరణ్ తదితరులు నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మొయినాబాద్ మెథోడిస్ జిల్లా అధికారి రివరెండ్ పి విజయరావు మాట్లాడుతూ ఆటల పోటీలు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని యువకులు కు నేటి సమాజంలో ఆటలు ఎంతో అవసరమని శారీరకదారుడెం పెంపొందడంతో పాటు మంచి అలవాటు ఏర్పడుతుందని మొయినాబాద్ జిల్లా లో ప్రత్యేకంగా ఈ ఆటల పోటీలు జిల్లా అనుబంధ సంఘాలైనటువంటి మెథడ్ సంఘాలలో





ఉన్నటువంటి ప్రతి ఒక్కరిలో స్నేహభావం పెంపొందించేలా ఫెలోషిప్ పెంపొందించడం కోసం ప్రతి ఏటా నిర్వహించినటువంటి ఆటల పోటీలు గత ఏడు సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు క్రీస్తు ప్రేమను కలిగి క్రీస్తు యొక్క ఉద్దేశము ఆయన సందేశము నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించే వలెనని నీకున్నదాంట్లో లేనివాడికి దానం చేయమని చెప్తుందని అలాంటి అలవాట్లు అలాంటి పద్ధతులు నేటి సమాజానికి అవసరమని క్రీస్తు మన కోసమే ఈ లోకానికి వచ్చాడని ఆయన వాక్యోపదేశం చేశారు ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మెథడిస్ట్ ఓల్డ్ స్టూడెంట్స్ పూర్వ విద్యార్థులు అదే విధంగా వివిధ సంఘాల నాయకులు సంఘాల పాస్టర్లు ప్రత్యేకంగా పాల్గొన్నారు.

## దసరా పండుగ ఘనంగా జరుపుకోవాలి – మహిళలకు చీరలు పంపిణీ చేసిన ప్రేమ్ కుమార్ గౌడ్







కేశంపేట్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 3): దసరా పండుగకు గ్రామంలో ఆడపడుచులు ,వృద్ధులు ,కొత్త బట్టలతో పండగ ఘనంగా జరుపుకోవాలని మహిళలకు ఉచితంగా చీరలు అందిస్తున్నట్లు ప్రేమ్ కుమార్ గౌడ్ తెలిపారు. కేశంపేట్ మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో దసరా ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఆడ పడుచులు వృద్ధులు పండగకు కొత్త బట్టలు తో దసరా బతుకమ్మ ఉత్సవాలు ఆట పాటలతో ఘనంగా నిర్వ హించాలని కానం బ్రదర్స్,, కానం ప్రేమ్ కుమార్ గౌడ్ గ్రామంలో 700 మంది మహిళలు ఉన్నారని అం దరికీ దసరా కానుక చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగరావు, శ్రీశైలం గౌడ్, భూపాల్ రెడ్డి, తోట ఆంజనేయులు, జమాల్ ఖాన్, బి ఆర్ఎస్ మం డల పార్టీ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, యాదగిరి రావు, జగన్మోహన్ రెడ్డి ,దశరథం ,మురళి, కనం ఉదయ్ గౌడ్, నాయకులు గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని చీరల పంపిణీ కార్యక్రమం విజయవంతం చేశారు.

## షాద్‌నగర్‌లో శరన్నవరాత్రి మహోత్సవాలు..

**బాలాత్రిపుర సుందరి దేవిగా ద ర్శనమిచ్చిన అమ్మవారు**





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 03) : దేవీ శరన్నవరాత్రి వేడుకలను షాద్‌నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల్లో మొదటి రోజైన గురువారం నాడు పట్టణంలోని పలు ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కన్యకాపరమేశ్వరి ఆలయంలో ...

పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆర్యవైశ్య సంఘం, అనుబంద సంఘాల సభ్యులు భక్తితో బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ, పుణ్య వాచకం, కలశ స్థాపన హోమం, సహస్ర నామ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సమయంలో ఆయా సంఘ సభ్యుల ఆద్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహంచారు.

బంగారు మైసమ్మ దేవాలయంలో ...

పట్టణంలోని ప్రాచీన దేవస్థానమైన బంగారు మైసమ్మ ఆలయంలో దేవీ శరన్నవరాత్రి వేడుకలు అమ్మవారి భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అందె మోహన్ సౌమ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలా మంత్రం సమస్త దేవీ మంత్రాల్లోనే ముఖ్యమైనదని, అందుకే విద్యోపాసకులకు మొదట ఈ మంత్రం ఉపదేశిస్తారని పురోహితులు మణిశర్మ తెలిపారు.

## మర్రి వెంకటమ్మకి ఘన నివాళి అర్పించిన కేఎల్ఆర్



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 03):కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మర్రి హనుమంత రెడ్డి తల్లి వెంకటమ్మ దశదినకర్మలో పాల్గొన పలువురు నాయకులతో కలిసి కే ఎల్ ఆర్ ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామం తోట యాట్లా ఫంక్షన్ హాల్లో జరిగిన దశదినకర్మలో కాంగ్రెస్ నాయకులతోపాటు నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పాల్గొన హనుమంత్ రెడ్డి మాతృమూర్తి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఆమె చిత్రపటానికి పూలమాలేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ,మర్రి లింగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పుట్టగళ్ల జగన్ ,పెతుల ఆనందరెడ్డి, బంగారు అశోక్, శేఖర్ ,వెంకటేష్ గౌడ్, భూపాల్ రెడ్డి, సామా వరుణ్ రెడ్డి, సుభాన్ యాదవ్ ,సహా కుటుంబ సభ్యులు నాదర్గుల్ వాసులు పాల్గొనే నివాళి అర్పించారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 03): అల్మాస్గూడలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్గూడ లో శ్రీదేవి నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనం ఇవ్వడం మొదటి పూజ రామిడి మంజుల కృష్ణారెడ్డి దంపతులు ప్రారంభించారు. మొదటి రోజు మహా పూజకు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి కమిటీ సభ్యులతో పాటు పెద్ద ఎత్తున గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# దసరా సెలవులకు ఊరు వెళ్తున్నారా!

**● పోలీసులు సూచిస్తున్న జాగ్రత్తలు ఇవే... ● తప్పనిసరిగా పాటించాలని సూచిస్తున్న కీసర సిఐ వెంకటయ్య**

కీసర,మేజర్న్యూస్ːదసరా పండుగను తమ స్వగ్రామాల్లో జరుపుకునేందుకు హైదారాబాద్ నుండి జనం తరలివెళ్తున్నట్లు తెలుస్తుంది. ఇదే అదునుగా దొంగలు రెచ్చిపోయే అవకాశముంది. దీంతో దొంగతనాల నివారణకు సైబరాబాద్ పోలీసులు కీలక సూచనలు చేసిన్నట్లు కీసర సిఐ వెంకటయ్య మీడియాకు తెలియజేశారు.

అవేంటో ఇక్కడ చూద్దాం..

దొంగతనాల నివారణకు సైబరాబాద్ పోలీస్ వారి ముఖ్య సూచనలు..

★ దసరా పండుగ సెలవులకు ఊరు వెళ్లాల్సి వస్తే మీ విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి.

★ సెలవులలో బయటకు వెళుతున్నప్పుడు సెక్యూరిటి అలారం మరియు మోషన్ సెన్సర్ ను ఏర్పాటు చేసుకోవడం మంచింది.

★ మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉన్న తాళము అమర్చుకునడం మంచిది.

★తాళము వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే మీ యొక్క స్థానిక పోలీసు స్టేషన్లో సమాచారము ఇవ్వండి.

★ మీ కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ కు సమాచారం ఇవ్వండి లేదా డయల్ 100 కు ఫోన్ చేయండి.

★ మీ వాహనాలను మీ ఇంటి ఆవరణ లోనే పార్కు చేసుకొండి. మీ ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా తాళాలు వేయండి, మరియు మీకు వీలైతే చక్రాలకు చైన్స్ తో కూడా లాక్ వేయడం మంచిది.

★ నమ్మకమైన వాచ్ మెన్ లను మాత్రమే సెక్యూరిటి గార్డులుగా నియమించుకోండి.

★ మీ ఇంట్లో అమర్చిన సిసి కెమెరాలను ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండాలి.



★ మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్ - పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి. వాటిని కూడా గమనించి దొంగతనాలకు పాల్పడుతారు అన్న విషయాన్ని గమనించండి.

★ మెయిన్ డోర్ కి తాళం కప్ప వేసినప్పటికి అవి కనిపించకుండా కర్టెన్స్తో కవర్ చేయడం మంచిది.

★ బయటకు వెళ్లేటప్పుడు ఇంటి లోపల మరియు బయట కొన్ని లైట్లు వేసివుంటే మంచిది.

★మీ ఇంటి దగ్గర మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తు ఉండమని చెప్పడం మంచిది.

★మీ ఇంటికి వచ్చే, వెళ్ళే దారులు మరియు ఇంటిలోపల సిసి కెమెరాలు లు అమర్చు కొని డి.వి.ఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశం లో ఉంచండి.

★ అల్మరా మరియు కప్ బోర్డ్స్ కు సంబంధించిన తాళాలు కామన్ ఏరియా అయిన చెప్పుల స్టాండ్, పరుపులు మరియు దిండ్ల క్రింద, అల్మరా పైన, డ్రెస్సింగ్ టేబుల్ లో మరియు కప్ బోర్డ్స్ లో ఉంచకుండా మీ ఇంట్లోనే రహస్య ప్రదేశం లో ఉంచడం మంచిది.

★ బంగారు ఆభరణాలు వేసుకొని ఫంక్షన్ లకు వెళ్ళేటప్పుడు తగు జాగ్రతలు తీసుకోండి.

★ సోషల్ మిడియాలో మీరు బయటికి వెళ్లే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు.

★ కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి. మీకు ఎవరిమీదైనా అనుమానం వస్తే తప్పనిసరిగా 100 టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించడం మర్చిపోవద్దు.

## దోమలో ఘనంగా దుర్గామాత ప్రతిష్టాపన



దోమ, మేజర్న్యూస్ (అక్టోబర్ 03)ః దోమ మండల కేంద్రంలో దసరా నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గురువారం దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ అవరణలో కొలువుదీరిన అమ్మవారిని బస్టాండ్ నుండి ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రతిష్టాపన పూజ తీర్థ ప్రసాదకార్యక్రమాలు జరిగాయి. ఈ ప్రతిష్టాపన కార్యక్రమంలో విగ్రహ దాత దాసరి రాజేందర్, మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ అనితా,మాజీ ఉప సర్పంచ్ గోపాల్ గౌడ్, బంగ్లా యాదయ్య గౌడ్, రమేష్ గౌడ్, జి విష్ణువర్ధన్ రెడ్డి, మాలి శివకుమార్ రెడ్డి, మాలి శ్రీనివాస్ రెడ్డి,బాల్ రెడ్డి,రమేష్ గుప్తా,దామోదర్ గుప్త, అరవింద్,మహిళ మనులు పలువురు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగకు ఊరికి వెళ్తున్నారా

# అయితే జాగ్రత్త

**● ఎస్ఐ ఆనంద్ కుమార్**



దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03)ః దసరా పండుగకు సొంత ఊర్లకు వెళ్తున్నారా.. అయితే తస్మాత్ జాగ్రత్త అన్ని దోమ మండల ఎస్సై ఆనంద్ కుమార్ మండల ప్రజలకు పలు సూచనలు సలహాలు తెలిపారు. దసరా పండుగ సందర్భంగా స్కూళ్లకు సెలవులు ఉండటంతో ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి సొంత ఊర్లకు వెళుతుంటారు. అయితే సొంత ఊర్లకు వెళ్లే ప్రజలు తమ విలువైన ఆభరణాలు తమ వెంట తీసుకెళ్లాలని బంగారం, వెండి,డబ్బులు, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై ఆనంద్ కుమార్ తెలిపారు.అదేవిధంగా సాధారణ రోజుల కంటే పండుగ సందర్భాలలో దొంగతనాలు ఎక్కువ జరుగుతాయని తెలిపారు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లే పరిస్థితి ఉంటే తమ ఇంటి పరిసరాలలో ఉన్న సీసీ కెమెరాల పై నిఘాలో ఉంచి తమ ప్రక్కల వారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఇంటిలో లైట్లు ఆర్పకుండా ఉండాలి అన్నారు.

## ఖమ్మం నాచారం గ్రామ పంచాయతీలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే



దోమ, మేజర్న్యూస్ (అక్టోబర్ 03)ః తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద దోమ మండల పరిధి లోని ఖమ్మం నాచారం గ్రామ పంచాయతీ లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వయించటం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రాజస్వమండలాదికారి వాసు చందర్ విచ్చేసి సర్వేను పరిశీలించిపలు సూచనలు, సలహాలు ఇచ్చరు, ఈ కార్యక్రమలోఎంపిడిఓ హెచ్. మహేష్ బాబు, తహసీల్దార్ పురుషోత్తం, ఎంపిఒ సోమలింగం, పంచాయతీ కార్యదర్శులు అలీం, జమిల్, విజయ్ కుమార్, వినోద్, రవి, జమీర్, జేఏ శ్రీనివాస్, సీసీ ఆంజమ్మ, అనిత, ఆశ శోభ, విఓఏ అలివేలు, మాజీ సర్పంచ్లు శాంత కుమార్, యాదయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి

**కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**

మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక నాయకులు కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు డ్రైనేజి,మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను పూర్తి చేసి ప్రజలకు విడతల వారిగా అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ,ఈ పవన్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్ స్థానిక నాయకులు మహేశ్వర్ రెడ్డి, జితేందర్, కాలనీ వాసులు రామాంజనేయరెడ్డి,రాఘవరావు, అశోక్ సంపత్ రెడ్డి, మాణిక్ రెడ్డి వేంకటేశ్వర శర్మ, బస్వేశ్వరావు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణకు సహకరించాలి

**రాజకీయ నేతలతో అడిషనల్ కలెక్టర్ సమావేశం**




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 3): ఓటరు జాబితా సవరణకు రాజకీయ నాయకులు సహకరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. గురువారం కొడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బీ.విజయ్కుమార్ తో కలిసి నియోజకవర్గంలోని రాజకీయ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి అన్నీ రాజకీయ పార్టీల నాయకులతు పూర్తి సహకారం అందించాలన్నారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా బీఎల్వోలు ఇంటింటి సర్వేను చేపట్టడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటర్లుగా నమోదు చేయడం, ఓటరు జాబితాలో సవరణకు సహకారం అందించాలని కోరారు. రాజకీయ నాయకులు ఓటరు జాబితా సవరణపై తమ అభిప్రాయాలు తెలిపారు. సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నవీన ఆదర్శ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ సంబరాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 3): కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. విద్యార్థులు రంగు, రంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి ఆటాపాటలతో అలరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బతుకమ్మ సంబరాల విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం బతుకమ్మలను కొడంగల్ పట్టణ శివారులోని బండెల ఎల్లమ్మ కుంటలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు డి.వెంకటయ్య, కరస్పాండెంట్ లక్ష్మి, ప్రిన్సిపాల్ డివి.నరేశ్రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రైస్తవ మత మాఫియాకు అక్రమంగా భూమిని పంచి పెడుతున్న ప్రభుత్వ అధికారులు



నవాబ్పేట్, మేజర్న్యూస్ (అక్టోబర్ 03)ః

నవాబ్ పేట మండలం వట్టిమినే పల్లి రెవెన్యూలో గల సర్వే నంబరు 100లో భూమిని క్రైస్తవ స్మృతి వానానికి 6-21 ఎకరాల భూమిని కేటాయించినట్లుగా జిల్లా మెజిస్ట్రేట్ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసి సందర్శించేందుకు మండల తహసిల్దార్కి ఏర్పాట్లకై ఉత్తర్వులు జారీ చేయగా ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు అధికారులను ప్రశ్నించారు. ఈ స్థలానికి సమీపంలో శ్రీ రుక్మిణి పాండురంగ (గోవర్ధనగిరి) ఆలయం ఉంది. ఈ స్థలాన్ని ఎట్టి పరిస్థితిలో ఇక్కడ కేటాయించొద్దని గతంలో పలుమార్లు అధికారులకు మెమోరాండం ఇవ్వగా మళ్లీ అధిక సంఖ్యలో గ్రామస్తులందరూ ఏకతాటిపై నిర్ణయం తీసుకొని మండల తాసిల్దారుని కలిసి విషయాన్ని వివరించి చెప్పగా తహసిల్దారు సానుకూలంగా స్పందించి ఇప్పటికీ ఎలాంటి కేటాయింపులు జరగలేదని కేటాయింపు కోసం దర్యాప్తు మాత్రమే జరుగుతుందని సమాధానం ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న వివిధ హిందూ సంఘాల నాయకులు కూడా తాసిల్దార్ కార్యాలయాన్ని చేరుకొని ఇప్పుడు ఉన్న ఈ భూ కేటాయింపు సమస్య గ్రామస్థాయిలోనే పరిష్కరించమని ఇది మండల, జిల్లా, రాష్ట్రస్థాయి సమస్యను చేయొద్దని ఒకవేళ అదే జరిగితే రాష్ట్రస్థాయి అన్ని హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమించుటకు పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు.